ANDHRA VIJAYAWADA PHONE No 396

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

విశాలాంధ్ర

రెం 1637

విజయవాడ] 31-1-1964 • శుక్రవారం [సంపుటి 13 సంచిక 303

... 6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం ...



ఫిబ్రవరి మూడవ తేదీన సత్యాగ్రహానికి రాష్ట్రమంతటా సన్నాహాలు

నల్లగొండ, నెల్లూరు, శ్రీకాకుళం, కడప, కర్నూల్, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో సంరంభం

విజయవాడ, జనవరి 30

అడవిపుత్రులకు వ్యతిరేకంగా, బంజర్లను సక్రమంగా పంపిణీ చేయవలసిందిగా కోరుతూ ఫిబ్రవరి మూడవతేదీన ప్రారంభం కానున్న సత్యాగ్రహానికి రాష్ట్రమంతటా చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. పలు ప్రాంతాలలో సత్యాగ్రహానికి తమ సంసిద్ధతను తెలియజేస్తున్నారు.

హుజూర్‌నగర్ తాలూకాలోని 82 గ్రామాలనుండి వచ్చిన నాల్గువేల మంది రైతు వ్యవసాయ కార్మిక ప్రతినిధుల సదస్సు అఖిలపక్ష కార్యాచరణ కమిటిచేసిన సత్యాగ్రహ తీర్మానాన్ని బలపరుస్తూ తీర్మానించింది.

హుజూర్‌నగర్‌లో జనవరి 24 వ తేదీన అఖిలపక్ష కార్యాచరణ కమిటీ చేసిన సత్యాగ్రహ తీర్మానాన్ని బలపరచుతూ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. సదస్సు ఏకగ్రీవంగా దానిని ఆమోదించింది.

తర్వాత తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అరిగంటి లక్ష్మీనారాయణ, తాలూకా కార్యాచరణ కమిటి ఏర్పాటునుగురించి మాట్లాడుతూ 9 మందితో ఒక కమిటీని ప్రతిపాదించారు. సదస్సు ఏకగ్రీవంగా వారిని ఆమోదించింది.

శ్రీ మేదరమెట్ల సుబ్బయ్య సదస్సుకు వచ్చిన ప్రతినిధులకు, కార్యకర్తలకు అభివందనలు చెప్పుతూ మాట్లాడారు.

సదస్సు ప్రారంభంలో శ్రీ డి. నారాయణరావు నిషేధితమను ప్రవేశపెట్టుతూ గత 2 నెలలుగా తాలూకాలో సత్యాగ్రహ ఉద్యమానికి జరిగిన కృషిని వివరించారు. ఈ సదస్సుకు గ్రామాలలో ప్రచారకదళాలు 30-40 మందితో 5 దళాలు ప్రచారం చేశాయనిని, సైకిల్ యాత్రాదళాలు చేసిన కృషిని వివరించారు. తాలూకా అంతటా 200 మంది కార్యకర్తలు 17 వ తేదీ నుండి 22 వ తేదీవరకు ఉరిని 100 గ్రామాలలో ప్రచారం చేసినందుకు కార్యకర్తలకు అభివందనలు చెప్పారు.

సదస్సు ముగిసిన తర్వాత 4000 మంది సదస్సులు జయజయ నినాదాలతో బారులుతీరి హుజూర్‌నగర్ పురవీధులలో ఊరేగింపు సాగించారు.

సదస్సుకు నినాదాలిస్తూ వుండగా కార్యాచరణ కమిటి నాయకులు అప్పుడేవచ్చిన మిర్యాలగూడెం ఆర్. డి. ఓ. గు. తహశీలుదారును కలిసి తదస్సులో ఆమోదించిన

(మిగతా 5 వ పేజీలో)

ఆళ్లగడ్డ తాలూకాలో 88 మంది సత్యాగ్రహులు

ఆళ్లగడ్డ, జనవరి 29

కర్నూలుజిల్లా ఆళ్లగడ్డ తాలూకాలో జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ యతుఉ పై. స్వామిరెడ్డి, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి నరసింహయ్య, కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ వెంకటేశంగార్లు జనవరి 24, 25, 28 తేదీలలో గూడిపాడు, మందలూరు, ముత్తలూరు, నరసాపురం, అలమూరు, మిట్టపల్లె, దాచెపల్లె, మర్రిపల్లె, ఓబుళంపల్లె గ్రామాలలో సుమారు 30 మైళ్లు కారినడకన పర్యటిస్తూ సత్యాగ్రహ పోరాటావశ్యకతను ప్రచారంచేశారు. 88 మంది రైతులు, కూలీలు సత్యాగ్రహులుగా నమోదు కాబడినారు. కార్యకర్తలు కదిలి ఎంత ఎక్కువ మందిని కలుసుకోగలిగితే అంత ఎక్కువ సంఖ్యలో ప్రజలు ముందుకు వస్తున్నారు.

ప్రధాని ఆరోగ్యస్థితి సంతృప్తికరమని వైద్యుల ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 30

ప్రధాని నెహ్రూ ఆరోగ్య స్థితి సంతృప్తికరంగా వుందని, ఆయన వేగంగా కోలుకుంటున్నారని అఖిల భారత వైద్య శాస్త్ర సంస్థ నిపుణులు నిన్న యిక్కడ ప్రకటించారు.

ఆ సంస్థలోని వైద్య నిపుణులు యీవారం ప్రధానికి రక్తపరీక్ష, ఎక్స్‌రే పరీక్ష జరిపారు.

"తమకు చికిత్స చేస్తున్న వైద్యులందరూ ఏకగ్రీవంగా సమ్మతించినమీదటే శ్రీ నెహ్రూ రేపల్లికి దినోత్సవ విన్యాసాలకు హాజరైనారు. ఈ విన్యాసాల పలితంగా ఏర్పడిన శ్రమను ఆయన బాగానే తట్టుకోగలిగాడు. ఆయన సాధారణ ఆరోగ్యపరిస్థితిపైగానీ, రక్తపోటుపైగాని ఎలాంటి దుష్ప్రభావమూ కలుగలేదు" అని వారు ప్రకటించారు.

నంబాల గ్రామంలో 20 మంది సత్యాగ్రహులు

పెల్లింపల్లి, జనవరి 29

అనిపాడు తాలూకా నంబాల గ్రామంలో జనవరి 23 వ తేదీన గొప్ప ఊరేగింపు జరిగింది. ఈ సభలో శ్రీయుతులు పి. నర్సయ్య, జి. మోపి., తిరపతిరావు, శ్రీ. గంగారాంగారలు సత్యాగ్రహ పోరాటాన్ని గురించి ఉపన్యసించారు. ఈ సభకు చుట్టుపట్ల గ్రామాలైన వంశీరి, గంగాపురం, గోటేటి కిష్టాపురంనుండి రైతులు పాల్గొన్నారు.

ఈ గ్రామంనుండి 20 మంది సత్యాగ్రహం చేయుటకై తమపేర్లను నమోదు చేయించారు.

(మరికొన్ని వార్తలు 2 వ పేజీలో)

కతకతవర్తకి దమయంతిజోషీ భాట్యంతూలో రాజకుటుంబీకుల సమక్షంలో రిపబ్లిక్ దినోత్సవ పంచవర్షాల్ నృత్య ప్రదర్శన తిప్పుతిరి.

కేరళ కాంగ్రెసు శాసనసభ్యుని ఆమరణాంత నిరాహారదీక్ష

"అధర్మ" మంత్రి చాకో, ప్రభుత్వంలో ఇంకా వున్నందుకు నిరసనగా

తిరువనంతపురం, జనవరి 30

అధర్మంగా వ్యవహరించిన మంత్రిచాకో మంత్రివర్గంలో వున్నంతవరకూ గవర్నరు ప్రసంగంపై జరిగే వోటింగులో పాల్గొనడం నైతికంగా తప్పు అని తాను నేడు శాసనసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. గోపాలన్ సభనుండి వాకౌట్ చేశారు.

సభనుండి బయటకు వెళ్ళిన వెంటనే శ్రీ గోపాలన్ శాసనసభకు దాపులోనే హాలులో ఆమరణాంత నిరాహారదీక్షను సాగించుతున్నానని ప్రకటన చేశారు.

శ్రీ గోపాలన్ గాంధీజయంతి రోజు తన ఉత్తరీయంవేసి, దానిపైన కూర్చొని నిరాహారదీక్షను ప్రారంభించాడు. మంత్రి చాకో రాజీనామా యిచ్చేంతవరకూ తన నిరాహారదీక్షను కొనసాగించగలనని ఆయన ప్రకటించారు.

శ్రీ గోపాలన్ నిరాహారదీక్ష పట్ల తమ సానుభూతిని వ్యక్తం చేసేందుకు గాను కమ్యూనిస్టు, పియస్ పి. మిస్టర్ మిరిగ్ పార్టీల సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు. సభలో తరువాత జరిగే కార్యక్రమంలో తాము పాల్గొనజాలమని ప్రకటించారు.

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ శంకర్ గవర్నరు ప్రసంగంపై జరిగిన తర్కానికి సమాధానం చెప్పుతూ స్పీకర్ వచ్చిన సవరణలపై వోటింగు తీసుకొనడం ప్రారంభించారు. వెంటనే శ్రీ గోపాలన్ లేచి ఏదో చెప్పబోగా ఆయనను కూర్చోవలసిందిగా స్పీకర్ కోరారు.

ముస్లింలీగు తరఫున ప్రతిపాదించబడిన సవరణను మొదట వోటింగుకు పెట్టారు.

సవరణకు వ్యతిరేకంగా కాంగ్రెసు సభ్యులంతా లేచి నిలబడగా శ్రీ గోపాలన్ తన స్థానంలో కూర్చొని వున్నారు.

కాంగ్రెసు సభ్యులు కూర్చొనగానే శ్రీ గోపాలన్ లేచి ఏదో చెప్పారు. కాని, ఆయన చెప్పినది ప్రెస్‌గ్యాలరీలో వున్న పత్రికా విలేకరులకు వినబడలేదు. దానితో సభలో కొంత కలవరం ఏర్పడింది. ప్రాంతంగా వుండవలసిందిగా స్పీకర్ పదేపదే కోరారు. ఆ తరువాత శ్రీ గోపాలన్ సభనుండి బయటకు వెళ్ళిపోయాడు.

శాసనసభ వెలుపల శ్రీ గోపాలన్ ఒక పత్రికా ప్రకటనచేస్తూ యిలా అన్నారు:

"ఈ రోజు గాంధీజీ వర్ధంతి. మృతవీరులకు నివాళులర్పించే దినం. దాకోరోపాటు వోటింగులో పాల్గొనడం నైతికంగా తప్పు అని నేను భావించాను.

కాంగ్రెసు యొక్క నైతిక ప్రమాణాలను

(మిగతా 5 వ పేజీలో)

మృత వీరులకు యావజ్జాతి భక్త్యంజలి

ఢిల్లీ, జనవరి 30

మృతవీరుల దినోత్సవమైన నేడు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీకి, తదితర దేశభక్తులకూ దేశంయావత్తు భక్త్యంజలి ఘటించింది.

ఢిల్లీలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉదయం 11 గంటలకు రాజఘాట్‌లో గాంధీ సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచారు. ఆ సమయంలో అక్కడున్నవారంతా మౌనాచరణం గావించి రెండు నిముషాలనిర్ఘాంతపోనం పాటించారు.

దక్షిణ వియత్నామ్‌లో మళ్లీ తిరుగుబాటు

సైగాన్, జనవరి 30

నేటి తెల్లవారుఝామునే దక్షిణ వియత్నామ్‌లో మళ్ళీ ఒక తిరుగుబాటు జరిగింది. గాలి గుమ్మటం దళాలు, ట్యాంకులు నగరాన్ని ఆక్రమించుకున్నాయి.

గత నవంబరులో తిరుగుబాటు అనంతరం అధికారంలోకి వచ్చిన సైనికనాయకత్వాన్ని, ప్రధానమంత్రి న్యూగ్వెయెన్-ఎన్‌గాక్ ధోను తిరుగుబాటుదారులు రిపెన్షన్‌లో ఉంచారు.

క్రొత్తగా అధికారం వశపరచుకున్న సైనికనాయకులు అమెరికాకు అనుకూలంగా తటస్థ విధానానికి వ్యతిరేకంగా ఉన్నవారని తెలుస్తుంది.

అమెరికా అనుకూలవాది అయిన జనరల్ ఖాహన్ ఈ తిరుగుబాటుకు అధ్యక్షత వహించారు దక్షిణ వియత్నామ్‌ను తటస్థ మొపరించాలనే ప్రతిపాదనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.

ఉత్తర రాష్ట్రాలలోని మొదటి పై నిలయం అధికారిగాఉన్న జనరల్ కాహన్ రెండురోజుల క్రితం ఒక సభకు హాజరయినారు అక్కడ తన మొదటి వెళ్ళిపోయాడు. కాని తిరిగి వెళ్ళిపోయాడు అక్కడే

(మిగతా 5 వ పేజీలో)

నిండైన తెలుగుకథ, మధురమైన సంగీతం, మరువదగని పాత్రలు, నటన మేళవించి నిర్మించిన ఒక అపూర్వ చిత్రాన్ని మీ రసహృదయాలకు సమర్పిస్తున్నాము

బాక్సాఫీసు మూవీస్

మాగాణమణులు

నిర్మాత సి. సుందరం. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

కథ, మాటలు ఆత్రేయ, ముళ్లపూడి వెంకటరమణ. సంగీతం కె.వి. మహదేవన్. ఛాయాగ్రహణ దర్శకత్వం పి.ఎల్. రాయ్. పాటలు ఆత్రేయ, దాశరథి, కొసరాజు
2వ యూనిట్ కెమెరా ఎం.కె. రాజు. 2వ యూనిట్ డైరెక్టర్ కె. విశ్వనాథ్. కళ జి.వి. సుబ్బారావు. నృత్యాలు హీరాలాల్, గోపాలకృష్ణ. ఎడిటర్ అసోసియేట్ డైరెక్టర్ టి. కృష్ణ, శ్రీ ఫిలిం సర్వీస్

మ్యాట్నీ లో ప్రారంభం ★ ఈ చిత్రం ప్రారంభంనుండి తప్పక చూడవలెను ★ టెంటు కొనగలం టెల: ఒక రూపాయి. పోస్టేజి 20 న.పై. ప్రతులకు: మకు బుక్స్ విజయవాడ-2

నవశకం ఆంధ్ర

బస్సుల జాతీయకరణ

కర్నూలుజిల్లా బస్సు జాతీయకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రాజీనామా యివ్వాలని సంకల్పించడం సముచితంగా ఉంది.

న్యాయస్థానాలు తీర్పువిమర్శచేసినప్పుడు, పౌదలదాల్చి ప్రభుత్వాధ్యక్షులు రాజీనామా యివ్వడం పార్లమెంటరీ సంప్రదాయం.

ఆ సుసంప్రదాయాన్ని వ్యక్తిగతంగా తాను పాటించదలచానని, "కాని నా పదవిని నా అంతట నేను వెంటనే వదలిపెట్టి వెళ్ళిపోవడానికి వీల్లేదుగదా! నా పార్టీ అనుమతి పొందాలి. అందుచేత రాజీనామా యివ్వడానికి అనుమతించవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాశానని" శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

"దీన్ని పార్లమెంటరీబోర్డు పరిశీలనకు పంపుతాన" న్నారు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్.

శ్రీ సంజీవరెడ్డి నిర్ణయం ప్రజాస్వామ్య సూత్రాల కనుగుణంగా ఉన్నా, రాజీనామా చేయవలసిన అవసరం లేదన్నారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య.

ఇంతమాత్రానికి రాజీనామా చేయవలసిన అవసర మేమిటన్నారు మహారాష్ట్రి ముఖ్యమంత్రి శ్రీ నాయక్.

వీటన్నిటినీ బట్టి చూస్తే ముఖ్యమంత్రి రాజీనామాకు కాంగ్రెసు అభిప్రాయసేకరణ అసుమతిస్తుందా? అనేది పెద్ద ప్రశ్నార్థకం.

దీని పర్యవసానం ఎలా ఉందో తేలుతున్నా. ఈలోగా సుప్రీంకోర్టు తీర్పుదృష్ట్యా. కర్నూలు జిల్లాలో బస్సుల జాతీయకరణకు ఏర్పడ్డ అసాంతరాన్ని గురించి, అందువల్ల ఉద్భవిస్తున్న అనర్థకాలను గురించి అటు ప్రభుత్వమూ, ఇటు ఆంధ్ర ప్రజానీకమూ చాల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం.

ఫిబ్రవరి 2 వ తేదీనుండి కర్నూలు జిల్లాలో జాతీయం చేసిన బస్సు రూట్లుమీద తమ బస్సులను ఉపసంహరించుకోవాలని అప్పుడే రోడ్డు రవాణాసంస్థ నిర్ణయించింది. ఫలితంగా ఆ జిల్లాలో ఉన్న మూడు ఆర్. టి. సి. డిపోలూ మూతబడి, అక్కడ పనిచేస్తున్న దాదాపు 15 వందలమంది కార్మికుల్ని ఏమి చేయాలన్నది ఒక పెద్ద సమస్యగా తయారౌతుంది. ప్రయాణీకులకు అనేక యిబ్బందు లేర్పడతాయి.

బస్సుల జాతీయకరణ అనేది మన రాష్ట్రావసరాల దృష్ట్యానూ, ప్రజాక్షేమం దృష్ట్యానూ అతి ముఖ్యమైన సమస్య. ప్రయివేటు బస్సు యజమానుల కుతంత్రాలవల్ల నైతేనేమి, న్యాయశాస్త్ర ప్రతిబంధకాల నధిగమించడంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యంవల్ల నైతేనేమి తొలిసుంచీ బస్సుల జాతీయకరణ దినదినగండంగానే ఉంటోంది. దానికితోడు పొలకపక్షమైన కాంగ్రెసులోని ఘనాతత్వాలు కూడా అగ్నికి ఆజ్యం పోసినట్టు తయారయ్యాయి. వీటన్నిటి మధ్యా నలుగుతున్న బస్సుల జాతీయకరణకు పరిపాలన రీత్యానూ, న్యాయశాస్త్రరీత్యానూ చిక్కులు రాకుండా ప్రభుత్వం తక్షణం తగు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని హెచ్చరిస్తున్నాం.

అమెరికా చర్యకు సోవియట్ నిరసన

తూర్పుజర్మనీపైకి యుద్ధవిమానాన్ని పంపినందుకు

మాస్కో, జనవరి 29

"తూర్పుజర్మనీపైకి అమెరికాయుద్ధవిమానాన్ని పంపడం బహిరంగమైన కవ్వింపు చర్య. కేంద్ర యూరప్‌లో పరిస్థితులను ఉద్రిక్త పరచడానికే ఇది ఉద్దేశించబడింది. దీనికి పూర్తి బాధ్యత అమెరికాయే వహించవలసి వుంటుంది" అని నేడు సోవియట్ ప్రభుత్వం అమెరికాకు నిరసన తెలిపింది.

టాస్ వార్తాసంస్థ ఈ విషయ పత్రాన్ని ప్రకటించింది.

సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో అమెరికా రాయబారి రాయ్‌కొన్నోర్‌కు ఈ నిరసన పత్రాన్ని ఇక్కడ అందజేశారని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది.

తూర్పుజర్మనీపట్టణం ఎర్‌ఫర్ట్‌కు తూర్పుగా 12 మైళ్ళలో ఉన్న వోగెన్‌బర్గ్ గ్రామం దగ్గర ఈ అమెరికా విమానం కూలింది. అందులోని సుగ్గురువై మానికులు మరణించారు. తూర్పుజర్మనీ బాణాగంలో 40 మైళ్ళ లోపల ఈ ప్రదేశం ఉంది.

అమెరికా విమానం తూర్పు జర్మనీ భూభాగంమీదకు రాగానే సోవియట్ మిగ్ విమానాలు వెంటాడి క్రిందికి దిగవలసిందిగా హెచ్చరిక చేశాయి. కాని అమెరికా విమానం విన లేదు. సోవియట్ విమానాలు హెచ్చరిక కాల్పులు జరిపాయి. అయినప్పటికీ అమెరికా విమానం పెడచెవిని పెట్టింది. దీనితోసోవియట్ విమానం అమెరికా విమానాన్ని కాల్చివేసి కూల్చివేసింది.

ఈ అమెరికా విమానం కొంతలు, ఆకపురు ప్రాంతంలో కూలిపోయింది. ఇందులో పున్న సుగ్గురు వైమానికులు వివాహితులే.

కేంద్ర యూరప్‌లో ఉద్రిక్త పరిస్థితులను కలుగజేయడానికి అమెరికా సైనికాధికారులు ఈ ప్రయత్నపూర్వకమే దిగారని సోవియట్ తన నిరసన పత్రంలో తెలియజేసింది.

ఎఫ్-39 రకం అమెరికా విమానం తూర్పు జర్మనీ సరిహద్దులోనికి పోయి అక్కడ అదృశ్యమైందనీ, సరిహద్దు దాటిన తరువాత కొన్ని నిముషాలు మాత్రమే రాడార్ తెరపై కనబడిందనీ ఆ తరువాత అదృశ్యమైందనీ అంటున్నారు. ఆ తరువాత కొన్ని విమానాలు వాటిని వెంబడిన గుర్తులు కనబడినాయనీ బాన్‌లో అధికారులు తెలియజేశారు.

తూర్పు జర్మనీలో 1960 లో మొదటి అమెరికా యుద్ధ విమానాన్ని సోవియట్ విమానాలు హెచ్చరిక చేసి క్రిందికి దింపాయి. అప్పుడు వైమానికులకు ఎట్టి ప్రమాదం కలగలేదు.

అమెరికా నిరసన

వాషింగ్టన్, జనవరి 29

నిరాయుధమైన తమ శిక్షణ విమానాన్ని తూర్పు జర్మనీలో కూల్చివేసినందుకు అమెరికా నేడు సోవియట్ యూనియన్‌కు అసమ్మతి తెలియచేసినట్లు అమెరికా విదేశాంగశాఖవారు ప్రకటించారు.

విమాన యానంలో పొరపాటున తమ విమానం తూర్పు జర్మనీ భూభాగంపైకి వెళ్ళిందని వీరు అన్నారు.

అందుకు ముందు బాన్‌లోని అమెరికా సైనికాధికారులు తమ శిక్షణ విమానం జాడకొరకు వచ్చినందని కోరినప్పటికీ, తూర్పు జర్మనీలోని సోవియట్ సైనికాధికారులు ఏమీ జవాబు యివ్వలేదని అన్నారు.

విమానం కూల్చినందుకు డీన్‌రస్క్ ఉక్రోషం

వాషింగ్టన్, జనవరి 30

తమ విమానాన్ని కూల్చివేయడం. "దారుణం, అవివేకం" అంటూ అమెరికా విదేశాంగశాఖకార్యదర్శి డీన్‌రస్క్ నేడువ్యాఖ్యానించారు. "ఇటువంటి సంఘటన జరగకుండా ఉండవలసింది" అని ఆయనఅన్నారు.

జపాన్‌నుండి తిరిగివస్తూ అంగ్రూప్ విమానాశ్రయంలో మాట్లాడుతూ డీన్‌రస్క్ సైనికులగా అన్నారు.

ముగ్గురు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగులసస్పెన్షన్

మద్రాసులో

మద్రాస్, జనవరి 30

మద్రాస్ రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమిషన్ తన అధీనంలో పనిచేస్తున్న ముగ్గురు ఉన్నతోద్యోగులను నిన్నటి నుండి సస్పెండు చేసింది.

సస్పెండు చేయబడినవారిలో ఒక కార్యదర్శి, ఒక సూపరింటెండెంటు, మరొక టైపిస్టు వున్నారు.

వీరు కొన్ని అక్రమ వ్యవహారాలు జరిపారని కమిషన్ జరిపిన ప్రాథమిక విచారణలో తేలింది.

నెహ్రూ సందేశం నాజర్‌కు అందజేత

కైరో, జనవరి 29

భారత విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ ప్రధాని నెహ్రూ ఇచ్చిన ఒకసందేశాన్ని అధ్యక్షుడు నాజర్‌కు అందజేశారు.

కమ్యూనిస్టులను హత్యకేసులో ఇరికించే యత్నం

అరికట్టవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి

తెనాలి, జనవరి 30

తెనాలితాలూకా ప్రాంతీయ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వడ్డూరి నాగేశ్వరరావు గారిలా ప్రకటిస్తున్నారు:

"తెనాలి తాలూకా కంచర్లపాలెం రాళ్ళపల్లి కోటేశ్వరరావు హత్యా సందర్భంలో గ్రామ కమ్యూనిస్టుపార్టీ ముఖ్యులను కేసులో యిరికించుటకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు లోగడ ప్రకటించియున్నాను. ఈ హత్యా కేసును విచారించుచున్న క్రైమ్ బ్రాంచి పోలీసు ఇన్‌స్పెక్టర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు గారితో కలిసి తుట్ర జరుపుతూ ఈ హత్యను అవకాశంగా తీసుకుని కమ్యూనిస్టుపార్టీని నాశనంచేసే తలంపుతో గ్రామ కమ్యూనిస్టు పార్టీ ముఖ్యులపై అనేక అక్రమ పద్ధతులద్వారా అబద్ధపు సాక్ష్యాలను సృష్టించి కేసును బనాయించ బూనుకున్నట్లు తెలుస్తూంది. కాన పై అధికారులు తక్షణం జోక్యం కల్గించుకొని న్యాయం కల్గించవలసిందిగా కోరుతున్నాను.

అనంతపురం జిల్లాలో పోలీసు కాల్పులు

ముగ్గురి మృతి

హైద్రాబాద్, జనవరి 30

పశువుల ఎరువు పోగుచేసుకొనే విషయంలో రెండు గ్రూపులమధ్యగొడవవచ్చి పెద్ద పర్యవసానానికి దారితీసింది. ఈ సంఘటన అనంతపురం జిల్లా మడ్డివల్లి గ్రామంలో గత సోమవారంనాడు జరిగింది. పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మరొకరికి ప్రమాదకరమైన గాయాలు తగిలాయి.

ఇరు వర్గాలకు చెందిన 150 మంది ప్రజలు లాఠీలతోనూ, బల్లెములతోనూ సాయుధులై వచ్చి పర్యవసానం జరిగిన సందర్భంలో ముందుగా హెచ్చరిక చేసిన తరువాతనే విధిలేక పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని. అక్కడి కేంద్ర పోలీసు కార్యాలయానికాయులు చెబుతున్నారు.

అమెరికాచే 562 టన్నుల భారీ రాకెట్ ప్రయోగం

ఫ్లారిడా, జనవరి 29

కేప్ కెన్నెడీ రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి నేడు కొత్తతరహా భారీ సూపర్‌రాకెట్‌ను అమెరికా ప్రయోగించింది.

ఈ ప్రయోగం నేడు 10 గంటలకు జరిగింది. ఈ రాకెట్ బరువు 562 టన్నులు.

ప్రయోగ వేదికమీద మెల్లిగా బయలుదేరిన రాకెట్ క్రమంగా వేగం అందుకొని పొగలను వదులుతుంటూ త్వరలో మేఘాలలో మాయమయ్యింది.

మొదటి దశలో పనిచేయవలసిన ఇంజన్ తన అవసరం అయిపోవటంతో పని ఆగిపోయి రెండవది పని ప్రారంభించిందని పరిశోధకులు వెల్లడించారు.

అనుకున్న క్రమానుసారం రాకెట్ కక్ష్యలో ప్రవేశించిందని కూడా తర్వాత వార్తలన్నారు.

కడపజిల్లా సత్యాగ్రహులు

మొదటిదశలో సత్యాగ్రహానికి సిద్ధమై వున్నట్లు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమీక్ష

కడప, జనవరి 29

శ్రీ ఆర్. చిన్న చెన్నారెడ్డిగారి అధ్యక్షతక్రింద జనవరి 18న సమావేశమైన కడప జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం జిల్లాలో సత్యాగ్రహ సన్నాహాలను సమీక్షించింది. వెనువెంటనే జరగవలసిన కార్యక్రమాన్ని గురించి నిర్ణయించింది. ప్రదమదశలో సత్యాగ్రహం చేయడానికి ఓదిన తాలూకాల్లో 100 మందికి పైగా ముందుకువచ్చినారు. సత్యాగ్రహ ప్రమాణ పత్రాలమీద సంతకాలు చేసే కార్యక్రమం ఇంకా సాగుతూనే వున్నది. జిల్లా అంతటా 25000 కరపత్రాలు పంచబడినాయి. కడప తాలూకాలో కమ్యూనిస్టు కార్యకర్తలు సత్యాగ్రహ వుద్యమాన్ని గురించి పైకిళ్ళమీద వెళ్ళి ప్రచారం గావించారు. రైతాంగం తమ బాధను వ్యక్తంచేసే కార్యకర్తలను ఆదరించి, అభిమానించారు.

రామచంద్రపురం తాలూకాలో 24 మంది సత్యాగ్రహులు

రామచంద్రపురం, జనవరి 29

సత్యాగ్రహుల పట్టికను తయారు చేయుటకు తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకాలోని వివిధ గ్రామాలను జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెడపాటి వెంకట్రావు, రామచంద్రపురంతాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, కానసనపల్లుకు శ్రీ పాలపర్తి మనసారామన్న, రామచంద్రపురం తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ చిట్టూరి నాగభూషణంగార్లు పర్యటించారు. రైతులను కలుసుకొని పార్టీ సభ్యులు, పానుభూతిపరుల సమావేశములనేవి ప్రచారం చేయడం కొనసాగుతున్నది.

ఇప్పటివరకు ప్రకటించిన సత్యాగ్రహుల పట్టిక కాక, మామిడికుదురులో 8 మంది, శివదేవుడు చిన్నపురంలో యిద్దరు, అత్తకుర్తిలో ఒకరు, కందలపాకలో ముగ్గురు, ఆంగరలో ముగ్గురు, పసలపూడిలో ముగ్గురు, చెల్లూరులో ఇద్దరు, ఉప్పలో ఒకరు, కుందూరులో ఒకరు సమోదు అయినారు.

సత్యాగ్రహులుగా సమోదు అయినవారిలో పసలపూడినుండి 72 సంవత్సరాల రైతు శ్రీ నల్లమిల్లి రామిరెడ్డిగారు, దుళ్ళనుండి ఇదివరకు కాంగ్రెస్ సత్యాగ్రహంలో జైలుకు వెళ్ళిన కాంగ్రెసువాది శ్రీ గోలుగుంటు బ్రహ్మానందంగారు కూడా వున్నారు.

రామచంద్రపురం తాలూకాలో దసీసం 150 మందిని సత్యాగ్రహులుగా సమోదు చేయుటకు కృషి జరుగుచున్నది.

ఖుత్బుషాపురంలో బహిరంగసభ

ఖుత్బుషాపురం, జనవరి 30

హుజూరాబాదు తాలూకా ఖుత్బుషాపురం గ్రామంలో జనవరి 22 వ తేదీన బహిరంగ సభ ఏర్పాటు చేయబడినది. సభకు గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి, శ్రీ చిలుకూరి రామమూర్తిగారుఅధ్యక్షత వహించారు. సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మేడరమల్లు సీతారామయ్య, శ్రీ అలిగు వల్లి వెంకటనర్సిహారెడ్డిగార్లు ఉపన్యసించారు. సభకు చుట్టుపక్ల గ్రామాలనుండి దాదాపు రెండు వేలమంది ప్రజలు హాజరైనారు. సభానంతరం కోహురి పున్నయ్యగారి చే అల్లుమని తీర్థయాత్ర అను హరికథ చెప్పబడింది.

వినుకొండ తాలూకాలో రెండు ప్రచార దళాల నియామకం

వినుకొండ, జనవరి 29

వినుకొండ తాలూకా రైతు కార్యకర్తల సమావేశం శనివారం 28 వ తేదీన శ్రీ సూరా బత్తుని సంజీవరావుగారి అధ్యక్షతను జరిగింది. సమావేశంలో జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ మూడాం నారాయణస్వామిగారు పాల్గొన్నారు.

ఆ తరువాత తాలూకాలో సత్యాగ్రహ ప్రచార నిమిత్తం, సత్యాగ్రహాలు చేర్పడను సమోదు చేయడానికిగాను రెండు దళాలను ఏర్పరచారు.

ప్రదమ దళంలో శ్రీ పులుపుల శివయ్య ఎం. ఎల్. ఏ., శ్రీ సూరాబత్తుని సంజీవు, శ్రీ జక్కా బాలకృష్ణప్పారావు, శ్రీ రేగు సత్యం, శ్రీ దర్శకర్ వెంకటేశ్వర్లు, శ్రీ విర్లపాటి గోవిందుగారలున్నారు. వీరు వినుకొండ బ్లాకులో పర్యటిస్తున్నారు.

రెండవదళం శ్రీ నాదెళ్ళ ఆంజనేయులు, శ్రీ కె. పూర్ణ చంద్రరావు, శ్రీ విశ్వనాథ్, శ్రీ వెంకటరెడ్డి మొదలైనవారున్నారు. ఈ పూరు బ్లాకులో పర్యటిస్తున్నారు.

వినుకొండ తాలూకా ఇనుమెళ్ళ గ్రామంలో అదనపు శిస్తువసూళ్ళను వ్యతిరేకిస్తూ శ్రీ గుత్తా రోశయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆ బహిరంగసభలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త శ్రీ కె. పూర్ణచంద్రరావు, జిల్లా యువజనసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ వి. శివప్రసాదుగార్లు ప్రసంగించారు.

ఇందుకూరు పేటలో

నెల్లూరు, జనవరి 29

నెల్లూరుజిల్లా ఇందుకూరు పేటలో జనవరి 28 న రాత్రి కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన గొప్ప బహిరంగసభ జరిగింది. వ్యవసాయపు పనులు వత్తిడి ఒకవైపు, మరోవైపు ముందు కుస్తున్న 15 వందలమందైనా ప్రజలుపాల్గొని ఎంతో ఉత్సాహంతో సభ ముగిసే వరకు శ్రద్ధతో విన్నారు.

గ్రామ యువజన సంఘం ఉపాధ్యక్షులు శ్రీ యస్. లక్ష్మయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టుసమితికార్యవర్గ సభ్యులు శ్రీ జి. ఎ. పద్మనాభయ్యగారు మాట్లాడుచూ, తుమసేశ్వర్‌లోజరిగిన కాంగ్రెసు మహాసభ సోషలిజం తన ధ్యేయమని తీర్మానించినా, ఆచరణలో కాంగ్రెసువారు గత 18 సంవత్సరములనుండి, దేశాన్ని పాలిస్తూ ప్రజలకు ఏం చేశారో మాకర్థమని యువజులుడన్నారు. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అయి, జాతీయ సంపదలో అత్యధికభాగం ఏ 14 కుటుంబాలకో చెందిందన్నారు.

ఇటువంటి వీరు సోషలిజం నిర్మిస్తామంటే ఎట్లా నమ్మగలం? అని ప్రశ్నించారు. ఈ విషయం పార్లమెంటులో మంత్రులే అంగీకరించారు.

అదాయం పన్ను చెల్లించేవాళ్ళు మన జనాభాలో ప్రతి 400 కి ఒక్కరు మాత్రమే. వారి సంఖ్య పెరిగిందని, వారిలో క్రింకిమొట్టువారి సంఖ్య కురింత పెరిగిందని, అందుచేత సంపద కేంద్రీకరణగాక వికేంద్రీకరణ జరుగుతూందని వాదించడం వితండవాదమే కాగలదు. గుత్త వ్యాపారుల శ్రేయస్సు కోరేవారు మాత్రమే అలాంటి అసత్య వాదన చేయగలరు.

సంపద కేంద్రీకరణను గురించి బిర్ల పత్రిక రిపబ్లిక్ సంచికలో బుగాబిలా సోవిట్ కమిటీ బయట పెట్టిన సత్యాలను ఇలా ప్రకటించింది.

"కేవలం 20 గుత్త వ్యాపార సంస్థలు కంపెనీలను కంట్రోలు చేస్తున్నాయి. వీరిచేతుల్లో 352 కోట్ల రూపాయల వాటా ఉన్నాయి. మొత్తం 1102 కోట్ల పెట్టుబడిని కంట్రోలు చేస్తున్నారు.

కేంద్రప్రభుత్వం ఈ గుత్తవ్యాపార కంపెనీలకు 128 కోట్ల లోను అప్పుగా ఇచ్చింది. వీటికి తిరిగి కార్పొరేషన్ 98 కోట్లు అప్పుగా 1960 నాటికి ఇచ్చింది. అనగా ప్రజల నుండి వసూలు చేసే డబ్బును బడా పెట్టుబడిదారులకు అప్పుగాయిచ్చి, అధికలాభాలు, గడించేందుకు ప్రభుత్వం తోడ్పడింది.

"అందుచేతనే 20 పెద్ద గుత్త వ్యాపార సంస్థలు పెట్టుబడి మొత్తం ప్రభుత్వేతర కంపెనీల పెట్టుబడిలో 1951 నాటికి 29.6 శాతం వుండగా 1958 నాటికి అది 32.44 శాతానికి పెరిగింది. ఇది సంపద కేంద్రీకరణకు ప్రత్యక్ష నిదర్శనమే గదా!

వీటిలోకల్లా పెద్ద గుత్తవ్యాపార సంస్థలైన టాటాలు, బిర్లాలు, మార్వాడీలర్స్, సాహూజైన్ నాలుగు కుటుంబాల స్వాధీనంలో 1951 నాటికి మొత్తం ప్రభుత్వేతర కంపెనీల పెట్టుబడిలో 17.81 శాతం వుండేది. అది 1958 నాటికి 22.34 శాతానికి పెరిగింది. టాటా, బిర్లాల రెండుకుటుంబాలే ప్రభుత్వేతర పబ్లిక్ కంపెనీల పెట్టుబడిలో 1958 నాటికి 18.51 శాతం అనగా బహుపంచు కంట్రోలు చేస్తున్నాయి. మొత్తం ప్రభుత్వేతర కంపెనీల పెట్టుబడిలో ఈ రెండు కుటుంబాలే దాదాపు 6 వ వంతు పెట్టుబడిని కంట్రోలు చేస్తున్నాయి.

మోండ్‌లోడ్ గుప్త పత్రికలు ఇవి వాస్తవం కాదని వితండించగలవా?

ఆంధ్ర ముఖ్యమంత్రి రాజీనామా సమస్య

కేంద్ర పార్లమెంటరీ బోర్డు పరిశీలిస్తుందని శ్రీ కామరాజ్

న్యూఢిల్లీ, జనవరి 30

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అందించే రాజీనామా లేఖను కేంద్ర పార్లమెంటరీ బోర్డు పరిశీలించగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ నిన్న యిక్కడ ప్రకటించారు.

తిరువనేశ్వర్ మహాసభ అనంతరం కొత్త పార్లమెంటరీ బోర్డు యిం కా యేర్పడలేదు. ఫిబ్రవరి 10 వ తేదీన యిక్కడ సమావేశం కానున్న కాంగ్రెసు కేంద్ర కార్యవర్గంలో యీ బోర్డు యేర్పాటు జరుగుతుంది.

శ్రీ సంజీవరెడ్డి రాజీనామా లేఖ యింత వరకు తన కందలేదనీ, కాబట్టి ఆ విషయం తాను వ్యాఖ్యానించలేననీ శ్రీ నాడార్ చెప్పారు. సంప్రదాయికమైన పద్ధతిని అనుసరించి, అలాంటి వ్యవహారం కేంద్ర పార్లమెంటరీబోర్డు పరిశీలనకు అప్పగించడం జరుగుతుందని ఆయన వివరించారు.

పేపరుమిల్లు బదిలీ సమస్య

ప్రణాళికాసంఘం నుండి వర్తమానంలేదని ముఖ్యమంత్రి

హైద్రాబాద్, జనవరి 30

రాజమండ్రి పేపర్‌మిల్లును ప్రయివేటు రంగానికి బదలాయించే సమస్యపై ప్రణాళికా సంఘంనుండి వర్తమానమేదీ యింతవరకు తమకు అందలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్నయిక్కడ పత్రికలవారితో చెప్పారు.

వారెంటి కలలో యిచ్చినా, రాష్ట్రప్రభుత్వమే స్వతంత్రంగా అదేవిధి అవిషయంపై ఒక నిర్ణయానికి వస్తుందని అడుగగా అన్నాడు.

రాష్ట్ర తృతీయ ప్రణాళికావ్యయం ప్రస్తుతమున్నది. 305 కోట్లునుండి మరో రు. 10 కోట్లు పెరుగుతున్నందుకు అయిన తన సంతృప్తిని ప్రకటించారు.

కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమే

భద్రతాసంఘం చర్చలవల్ల యిందులో మార్పు ఉండదని కాశ్మీర్ ప్రధాని ఉద్ఘాటన

శ్రీనగర్, జనవరి 29

పాకిస్తాన్ కోరికమీద భద్రతా సంఘంలో కాశ్మీర్ సమస్యపై చర్చించబడంవలన, కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగమని, కాశ్మీరుప్రజలు చేసిన నిర్ణయంలో మార్పు ఏమీ ఉండదని ప్రధాని షంసుద్దీన్ నేడు ఉద్ఘాటించారు.

జాతీయ మహాసభ కార్యకర్తల సభలో శ్రీ షంసుద్దీన్ ప్రసంగిస్తూ, పాకిస్తాన్ తాను ఆక్రమించుకున్న ప్రాంతాలను ఖాళీచేయడం మొక్కటే కాశ్మీరు సమస్య పరిష్కారానికి వాస్తవ మార్గమన్నారు.

భద్రతా సంఘంలో కాశ్మీరు సమస్యను తీసుకురావటంలో పాకిస్తాన్ అసలు ఉద్దేశ్యం భారత దేశాన్ని దిక్కుల్లో పెట్టటానికే నన్నారు.

పాకిస్తాన్ అంటే ద్వేషములేదనీ, యితరుల మీద ఆధారపడకుండా స్వతంత్రంగా నిలబడాలని కోరుకున్నామనీ, భారతదేశంలో కల్లోలానికి పాకిస్తాన్ మూలం కాకూడదని కోరుకున్నామనీ శ్రీ షంసుద్దీన్ తెలియజేశారు.

రాష్ట్రంలో జాతి సమైక్యతను చెడగొట్టటానికి, దేశంలోని అలౌకిక విధానాన్ని నాశనం చేయటానికి పాకిస్తాన్ నరిహేరు సంవత్సరాల నుండీ ప్రయత్నం చేస్తున్నదనీ, అయితే యీ ప్రయత్నాలను కొనసాగనివ్వరాదని కాశ్మీరు ప్రజలు దృఢనిశ్చయం చేసుకున్నారని కూడా తెలియజేశారు.

జాతీయ మహాసభమీద చేస్తున్న విపర్యలను ప్రస్తావించి, అలౌకిక ప్రజాస్వామిక సోషలిజం నిర్మాణానికి కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాన్ని అధికారపార్టీ అనుసరిస్తున్నదనీ, అయితే అదులుబడిపే విధానాల్లో కొందరు జేరిందవచ్చునని, కాని కాంగ్రెస్ విధ్వంసం చేయటానికి కొన్ని శక్తులు పనిచేస్తున్నప్పుడు

పార్టీలోని అందరూకలసి పనిచేయవలసి ఉందనీ, ప్రజల అభివృద్ధికి నిర్మాణాయక పాదనలు చేయటానికి అవ్యంతరం లేదని కూడా శ్రీ షంసుద్దీన్ తెలియజేశారు.

పార్లమెంటరీ ప్రజాస్వామికానికి జాతీయ మహాసభ కట్టుబడి ఉంటుందన్నారు.

జాతీయ మహాసభను నామరూపాలు లేకుండా చేయాలని కొందరు పన్నుతున్నారనీ, కాని ప్రజలు అంటే జాతీయ మహాసభను ఉన్నంతకాలం దానిని ఎవరూ ఏమీ చేయలేరని కూడా ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తగిన సహకారం అందించినందుకు కృతజ్ఞత తెలియజేశారు.

ప్రేమ్‌నాథ్ డోగ్రా హెచ్చరిక

పాకిస్తాన్‌గానీ, మరే యితర విదేశంగానీ కాశ్మీరు సమస్యలో జోక్యంకల్గించుకునే అవసరం లేదనీ, అదిపూర్తిగా అంతరంగిక వ్యవహారమనీ ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా నేడుజమ్మూ ప్రజాపరిషత్ కార్యకర్తల సభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

ఈ మధ్య కాశ్మీరులో జరిగిన సంఘటనలతో ప్రజలు భారతదేశం యడల తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారనీ, కేంద్ర అధికారులు అయిందుకు ద్రోహం తలపెట్టకూడదనికూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రంలో మత సామరస్యాన్ని నిలబెట్టటానికి కార్యకర్తలు జాగ్రత్తగా కృషి చేయాలనికూడా విజ్ఞప్తిచేశారు.

ప్రజాపరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] కుమార్ కౌశల్ మాట్లాడుతూ, మహమ్మద్ షమీ వంటి జాతీయ నాయకులను విడుదల చేయాలనీ, కాశ్మీర్ రాజకీయాలందు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జోక్యం ఉండాలనికూడా కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

ఎక్కలి తాలూకానుండి వందమంది సత్యాగ్రహులు

ఎక్కలి, జనవరి 30

శ్రీకాకుళంజిల్లా ఎక్కలితాలూకా నుండి వందమంది అదనపు శిస్తు వ్యతిరేక సత్యాగ్రహంలో పాల్గొనటానికి సిద్ధంగావున్నారు.

శ్రీకాకుళంజిల్లా ఎక్కలి తాలూకాలో పైల వాసుదేవరావు, బమ్మిడి శ్రీరాములుగార్లు తాలూకా మొత్తంగా వివిధ గ్రామాలలో పర్యటన చేసుకొంటూ, సత్యాగ్రహ వాలంటీర్ల చేత ప్రమాణ పత్రాలలో సంతకాలు చేయించారు.

మైసూరియ్యావారు యెవ్వరు లేరన్నారు. ప్రణాళిక అవసరాలు అని ఎంత గొంతెత్తి అరచినా, అర్థపెట్టే మొత్తాలలో ఎక్కువ భాగం కాంట్రాక్టర్లు కాజేస్తుంటం జరుగుతూందన్నారు. కోటాసుకోట్లు అర్థపెట్టినప్రాజెక్టులు గంగపాలు అవుతున్న సంగతి తెలియనదనీ, ఒకప్పుడు దిన్న కాంట్రాక్టర్లుగా నున్న వారు, తమనాసుకోట్లకు పడగలెత్తుతున్నారంటే, ఈ డబ్బుఅంతా ఎక్కడకో ఆరోపించడన్నారు.

డా. శేషారెడ్డి, శ్రీ యస్. కాంతారావు, జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యులు శ్రీ పి. వేదాచలంగార్లుకూడ మాట్లాడారు.

యువజన సంఘం, ఇతర వ్యక్తులు అనేక మంది ఉపన్యాసకులకు పూలదండలు వేశారు. అధ్యక్షుని వందనములతో సభ సమాప్తమైంది. సభానంతరం, దాదురుమడుగు "రాం"చే ఏర్పాటు చేసిన ప్రదర్శించ బడింది.

సభకుముందు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యులు శ్రీ లొన్నా రోబయ్య నాయకత్వాన 100 మంది యువకులు ఎర్రజండాలతో కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్ అనే నినాదాలతో పట్టణమంతా పెద్ద ఊరేగింపు జరిపారు.

ఈ మధ్య స్థానిక రూపాయలు చేస్తున్న వ్యాన్యాల సందర్భంలో ఈ బహిరంగసభ ప్రజలలో ఎంతో ఉత్సాహాన్ని కల్గించింది.

యలమర్రులో పదిమంది సత్యాగ్రహులు

యలమర్రు, జనవరి 1

కృష్ణాజిల్లా యలమర్రు గ్రామ కమ్యూనిస్టుపార్టీ జనవరి నాడి సమావేశం శ్రీ మల్లి వేంకటరత్నంగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశములో శ్రీ కొల్లి లక్ష్మణస్వామి శ్రీ కొత్తూరి సుబ్బారావుగార్లు అధికారపార్టీ నిరవసగా, ఐదుగుర్ల మనకాన్ని కోరుతూ జరిగే సత్యాగ్రహ పోరాటానికి ప్రజలలో తప్పనిసరిగా పాల్గొనవలసి వస్తుందని కృషి చేయాలని కోరారు. అట్లనే ఐదుగుర్ల చేరడానికి వందలాదిమంది సత్యాగ్రహ సంఘర్షణలో ప్రదర్శనిస్తారని,

ANDHRA VIJAYA

చీనా వీసాలురాక మైత్రీయాత్ర విరమణ

ఇంక వస్తాయనే ఆశకూడా లేదని యాత్రాదళం ప్రకటన

లఖింపూర్, జనవరి 30

ఢిల్లీ - పెకింగ్ మైత్రీయాత్ర నేటితో ముగింపు వేయబడినట్లు లఖింపూర్ జిల్లాలోని (అస్సాం) మైత్రీ ఆశ్రమం నేడు ఒక ప్రకటన చేసింది. భారత - చైనాలమధ్య మైత్రీభావం పెంపొందించే వుద్దేశంతో కారినడకన జరుపబడేదిన ఈ యాత్రాదళం చైనా ప్రభుత్వపు వీసాల కోసం మూడు నెలలుగా లఖింపూర్ జిల్లాలోని మైత్రీ ఆశ్రమంలో నిరీక్షిస్తుంది. చైనాలో అడుగు పెట్టేటందుకు వీసాల కోసం ఇతర ప్రయత్నాలు కొనసాగుతూనే వుంటాయని తెలుపుతూ దిగువ ప్రకటన చేయబడుతూంది.

"మైత్రీ సందేశంతో చైనా ప్రజలమధ్య నుంచి కారినడకన వెళ్ళేటందుకు యాత్రాదళానికి అనుమతి యిచ్చేటట్లుగా చైనా ప్రభుత్వానికి నచ్చజెప్పేటందుకు మేం చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. అందుకు చింతిస్తున్నాము. ఇంకా ఎదురు చూస్తూ కూర్చోడం వల్ల శరీరం వుంటుందనుకోవడం లేదు. అందువల్ల ఈ యాత్రను ముగింపివేయడం జరుగుతుంది. ఈ యాత్రలో పాల్గొంటున్నవారు, తమకు ఊపొందించిన సంస్థలు, ప్రపంచశాంతి బ్రిగేడు, భారతీయ శాంతి సేనామండలి చైనా ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పే ఉద్దేశం, ఈ రెండు దేశాలమధ్య ఉద్రిక్తతను తగ్గించేటందుకూ తమ ప్రయత్నాలను మళ్లీ సాగించవలసిన బిన్నపత్రాలను పంపుతాము.

ఈ యాత్ర ఢిల్లీలోని మహాత్మా గాంధీ జ్ఞాపకార్థ స్థలంనుంచి బయలుదేరింది. అంతర్జాతీయ సహకారాలను యుద్ధద్వారా పరిష్కరించే బందుకు పూనుకోవడం అనేది వుద్దేశ్యంతో తుంగకరమనే పూర్వ విశ్వాసంతో యీరచ్చ. 'అహింసా, అమెరికాలనుంచి వచ్చిన శిక్షణం త్యక్తులతోకూడిన ఈ అంతర్జాతీయ యాత్రాదళం బయలుదేరింది. భారతదేశంలో 1000 మైళ్ళు కారినడకన నడిచి బర్మా సరిహద్దు దగ్గరలోని "శెడోఖ చేరింది.

"భారతదేశంలోని గ్రామాలూ, పట్టణాలూ 200 కు పైగా దాటి మేము ప్రజలమధ్య స్నేహపూర్వక సంబంధాలు నెర్పరిచేందవలసిన అవసరతను గురించి లక్షలమంది ప్రజలకు గట్టిగా చెప్పాము. అక్షరాలూ, యుద్ధమూ స్నేహానికి దారి తీయవని చెప్పాము. మానవ విలువలకు ప్రత్యామ్నాయ మార్గంగా అహింసా మంత్రాన్ని బోధించాము.

"పేదరికాన్ని వృద్ధిచేసుకుంటుంటే మేం చేసిన ప్రయత్నాలు ఎంతవరకు ఫలించాయో మేము చెప్పలేము. కాని ఒక్కటి చెప్పగలము. సరిహద్దు సంవర్షణం ఫలితంగా దేశంలో జాతీయభావం ఉద్భవించిన తరువాత ప్రజలు మాకు సహృదయంతో స్వాగతం ఇచ్చారు; మా మాటలు విన్నారు. మా మైత్రీ సందేశం యెడల సానుభూతి చూపారు. వందలకొలది మంచి సర్వోదయ కార్యకర్తలూ, దేశంలోని ఇతర ప్రజాసేవకులూ మా యాత్రా దళాన్ని బలపరిచారు. సభలు ఏర్పాటు చేశారు. ఆతిథ్యం ఇచ్చారు. మా రివ్వెన సహాయంతోనే ఈ యాత్ర సాగగలిగింది. మా రందరికీ కృతజ్ఞులం. శాంతి సదస్థితులను దృఢపరచేందుకు మేము చేసే కృషి సఫలం అవుతుందని ఆశిస్తున్నాము.

గత సంవత్సరం జనవరి నెలలో ఈ యాత్రాదళం బయలు దేరడానికి ముందుగానే చైనా శాంతి కమిటీతో మొట్టమొదటనే మాట్లాడడం జరిగింది. పి. జె. ముస్టే, ప్రపంచ శాంతి బ్రిగేడుకు చెందిన సిద్ధరాజ ధఢ్ఢా, జపాను శాంతిసంఘం అధ్యక్షులు రివరెండు విచిదర్శుజీ వహాయంతో ప్రసంగించారు. రివెండు నెలలో యాత్రా దళ సభ్యులు విమానంలో హాంకాంగ్‌కూ, జపానుకూ వెళ్ళి చైనా శాంతి కమిటీతో ముఖాముఖి సంబంధాలు పెట్టుకొనే టందుకు ప్రయత్నించారు

"ఈ యాత్రా దళంతో అభిమానంగలవారు ప్రపంచం అన్ని దిశలనుంచీ దళాన్ని రానివ్వవలసిందిగా పెకింగ్‌ను కోరారు. రివ. విచిదర్శు పూజ స్వయంగా పెకింగ్ వెళ్ళి యాత్రాదళం గూర్చి వాదించారు. అమెరికాలోని వీగ్రోవుద్యమ నాయకులయిన రివ. మార్టిన్ లూథర్ కింగ్ మొదలయిన వారు చైనాలోకి యాత్రా దళాన్ని రానివ్వాలని కోరారు. అయితే, ఆ ప్రయత్నాలేవీ ఇంతవరకు ఫలించలేదు.

తన భూభాగం గుండా యాత్రాదళాన్ని పోనివ్వడానికి భూటాన్ పాలిస్తామ్ నిరాకరించింది. దళం అస్సాం చేరుకున్నాక చైనాసరిహద్దులకు వెళ్ళేటందుకున్న వివిధమార్గాలను పరిశీలించింది. చైనాలోకి వెళ్ళేటందుకు అనువుగా తాను విసాలివ్వనని బర్మా ప్రభుత్వం నిరాకరించింది. చైనాకు విసాలుండే తప్ప యాత్రాదళాన్ని రానివ్వడానికి హాంకాంగ్ అధికారులు నిరాకరించారు. చైనావారు విసాలివ్వనిదే చైనికంగా ఉద్రిక్తస్థితిలోవున్న నేపాల గుండా వెళ్ళనివ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించలేదు.

భారత-చైనా దేశాల రెంటికీ మిత్రులుగా మేము ఈ సమయంలో, చైనాలో అడుగు పెట్టకుండా నిరాకరించిన విషయాన్ని అర్థం చేసుకొన ప్రయత్నిస్తున్నాము. మొదటనే వ్యక్తిగత సంబంధం పెట్టుకోలేక పోవడం శాశ్వతం. చైనా ఇంకా అంతర్జాతీయంగా ఏకాకిత్వం అనుభవిస్తూండడం కావచ్చు. మైత్రీ యాత్రాదళం రాకను నిరోధించేటందుకు కారణం కీడుబుద్ధా, మా సందేశానికి చైనా స్వాగతం పలికి రోజు రాకపోడనే మా విశ్వాసం. భారత ప్రజా, చైనా ప్రజా కూడ మిగతా ప్రపంచ ప్రజలందరిలాగే అన్ని యుద్ధరయాలూ కోరని. అయితే సేకరణ పలన కలిగే ఆర్థిక భారాలు తొలగి శాంతంగా జీవించాలనే కోరుకున్నారని మేము నమ్ముతున్నాం.

"ఈ మైత్రీ యాత్రను శాంతి స్థాపన కొరకు పరిశోధన ప్రయత్నంగా భావిస్తున్నాం. ఇది భారత - చైనాలమధ్య అంగీకారం ఏర్పడడానికి తోడ్పడగలదని భావిస్తున్నాం. అసియా ప్రజలకు, ప్రపంచ ప్రజలకూ కూడ బాధ్యతకలిగిన అంగీకారం సాధించేటందుకు హామీకలిందిగా ప్రపంచ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము."

జనవరి 18 నుంచి 30 వరకూ 4 రోజులు పాటు మైత్రీ ఆశ్రమంలో సమావేశం జరిగింది. మైత్రీ యాత్రాదళ కార్యక్రమాన్ని చర్చించింది. భావి కార్యక్రమాన్ని ఆలోచించింది.

ప్రపంచశాంతి బ్రిగేడ్ అధ్యక్షులు విజ్ఞానం అధ్యక్షులు శ్రీ జయప్రకాశనారాయణ, సర్వసేవాసంఘ అధ్యక్షులు శ్రీమన్ మోహనతోపాటు, జపాను బౌద్ధసంఘ ప్రతినిధి రివ. మరుయామా జి జి ఈ మైత్రీ యాత్రాదళంలో వున్నారు. తెలుగు దేశంనుంచి శ్రీ లక్షణం యాదళంలో ఒక సభ్యుడుగా పాల్గొంటున్నారు.

అద్దెవిలువలో 25 శాతం పన్ను

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ రేట్ పేయర్సుసంఘతీర్మానం

విజయవాడ, జనవరి 28

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ రేట్‌పేయర్సు అసోసియేషన్ కార్యవర్గం నిన్న శ్రీ ఎస్. వి. యల్. నరసింహారావు (గుంటూరు) అధ్యక్షతన సమావేశం అయింది. కొత్త మున్సిపాలిటీల బిల్లుపై చర్చ జరిగింది. మున్సిపాలిటీల పన్ను ఆస్తివిలువపైగాక, అద్దెరాబడిని పట్టివెయ్యాలనీ, పన్నూ, సెస్సులూ కలిపి అద్దె విలువలో 25 శాతానికిమించరాదనీ తీర్మానాలు చేశారు. సెలక్టుకమిటీ ముందు సాక్ష్యం ఇవ్వడానికి అవకాశం కలిగించాలనీ, లా కమిషన్ రిపోర్టును ప్రచురించాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు.

లారీ వెడుతుండగా కూలిన వంతెన

మార్టేరు, జనవరి 29

పశ్చిమగోదావరిజిల్లా మార్టేరు గ్రామమునకు మూడు మైళ్లదూరంలో ఉన్న నక్కలకాలువ వంతెనమీదుగా అదంటవైపు లారీ రోడుతో వెళ్ళుతుండగా కూలిపోయింది. ఆ లారీలో వున్న సరకు నీటిపాలైనది. 27 వ తేదీన రాత్రి ఈ ప్రమాదం జరిగింది.

తాడేపల్లిలో దౌర్జన్యం

తాడేపల్లి, జనవరి 29

విజయవాడ సమీపంలోని పీతానగరంవద్ద సముద్రాల యేనురత్నం, యిట్టా నాగేశ్వరావు, యిట్టా వెంకటేశ్వర్లు మరికొందరు జనవరి 23 ఉదయం పూట ఆంజనేయ గుడి ప్రాంతంలో కూర్చుని మాట్లాడుకొనుచున్నారు. ఆ సమయంలో హెడ్‌కానిస్టేబుల్ అబ్దుల్‌నబీ, మరికొందరు పోలీసులతో ముట్టడించి, "మీరు పేకాట ఆడుచున్నారు గనుక మా మామూళ్ళు ఇవ్వమని" అడిగారు. ఇవ్వని యెడల మీపై కేసు పెడ్తానని, సముద్రాల యేనురత్నంను దబాయించారు. ఆ సమయానికి యేనురత్నం తయారవడి పరిగెత్తగా వెంబడించి పట్టుకొని జాలీలతో కాళ్ల చేతులు విరగకొట్టి, నోటి వెంట నెత్తురు వచ్చునట్లు కొట్టాడు. పైగా తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో 24 గంటలలో రిమాండ్ చేయక స్టేషన్‌లోనే ఉంచుకొన్నారు. ఈ అక్రమములపై గుంటూరుజిల్లా కలెక్టరుకు ఎన్. పి. కె వెంటనే టెలిగ్రాం ఇచ్చారు.

గ్రామాభ్యుదయానికి కోటిపాడులో పథకం

విజయవాడ, జనవరి 28

గ్రామాలలో వచ్చే రెండేళ్లలో 3 లక్షల రూపాయలు విజయవేసి మానవశ్రమ మనదిగా గింది పనులు సాగించేటందుకు విజయవాడ జిల్లాలోని కె. కోటపాడు గ్రామ ఒక కార్యక్రమాన్ని రూపొందించింది.

పాతుకు తన్నివంచడం, రోడ్లు పోయడం, పెట్టడూములను పల్లపు భూములు చేయడం, చిన్న చిన్న వంట చెరువుల్ని మరమ్మత్తు చేయడం, చేపలు పెంపకం ఏర్పాట్లు మొదలయినవి ఆ కార్యక్రమంలో భాగాలు.

సహకార రంగంలో మధ్యదళారీలా?

రాష్ట్ర కోఆపరేటివ్ స్టోర్సు ఫెడరేషన్ నిర్మాణయత్నాలు

విజయవాడ, జనవరి 27

రాష్ట్రప్రభుత్వ, కేంద్రప్రభుత్వోద్యోగులు విస్తారమైన సంఖ్యలో కేంద్రీకృతమైన విజయవాడ పట్టణంలో జిల్లా యస్. జి. ఓ. అసోసియేషన్‌యొక్క దీర్ఘకాలిక కృషివలితంగా పబ్లిక్ సర్వెంట్స్ కోఆపరేటివ్ స్టోర్సు యేర్పడి రిజిస్టరయి భారీయెత్తున జయప్రదంగా పని జేస్తోంది. ప్రభుత్వోద్యోగులకు కావాల్సిన అతోర తప్పులు, ఇతర నిత్యజీవితావసర వస్తువు లన్నిటినీ వీలయినంతవరకు భారీయెత్తున అవి ఉత్పత్తి అయిన స్థానాలనుండే నేరుగాకొని, సరసమయిన ధరలకు అందిస్తోంది. దీనికి పెట్టుబడిగా ఒకటిన్నర లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సాయంకూడా చేసింది.

ఇలాగే ప్రభుత్వోద్యోగులే గాక ఇతర ప్రజానీకానికి కూడా ఉపయోగపడునట్లుగా యీ జిల్లాలో పనిజేస్తోన్న మరొక పెద్ద సహకార సంస్థ ది విజయనగరం కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు అనబడేది.

ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఒక పథకం ప్రకారం రాష్ట్ర మంతటికీ ఒక కోఆపరేటివ్ స్టోర్సు ఫెడరేషన్‌ను ఏర్పరచి, దానికి ఏర్పాటిని శేటాయించి, కొన్ని నిర్దిష్టమయిన నియమాలు భారీయెత్తున కొనడం దిగువ స్టోర్సుకు సరఫరా జేయడం, దాన్ని పూచీగాపెట్టి దాని పెట్టుబడికి దిగువ స్టోర్సు పెట్టుబడి ధనంలో తగు భాగం బదలాయించాలని చూస్తోన్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు లక్షన్నర రూపాయల పెట్టుబడిసహాయంపొందినపబ్లిక్ సర్వెంట్స్ కో-ఆపరేటివ్ స్టోర్సు ఒక్క డా వి సుం జే యాభై వేల రూపాయల పెట్టుబడి యీ కొత్త ఫెడరేషన్‌కు బదలాయించవలసి వుంటుందని తెలుస్తోంది. ఇది జరిగితే, స్థానిక సమితులు, ప్రాంతీయసమితి అయిన సహకార స్టోర్సు యొక్క కార్యకలాపాలు విస్తృతి సన్నగిల్లడమే గాక, ఫెడరేషను అనే దళారీ రంగంలో ప్రవేశించడం, అకారణంగా దానినిర్వహణఖర్చులు, అది జరిగే చేకూరవలసిన రవాణా ఖర్చులు మొత్తం కలిసి నరుకు ఎల్లరధర జాగా పెరిగి వినియోగదారు నెత్తిన పడడం అవుతుందని ఊక్కడ అందోళనగా ఉంది.

తమధ్య కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 800 మందికి పైగా కార్మికులున్న పారిశ్రామిక సంస్థలలో యజమానులు యేర్పరచాల్సిన వినియయ సహకార సంస్థలుకూడా యీ ఫెడరేషన్‌లో అంతర్భాగం కావాలని తలపెట్టినట్లు తెలుస్తోంది.

ఈవిధంగా వినియయదారుకి పరుకు చౌకగా అందిండడం అనే పేరుతో అతిగా సహకారం జరపడంవల్ల ధరల పెరుగుదలకు తోడ్పడుతుందన్న భయంతోపాటు యిదేమైన ఆక్రమణకు ఉద్యోగ కల్పనా యోచనకాదుగదా అనే అనుమానంకూడా యిక్కడి సహకార కార్యకర్తలకు కలుగుతోంది.

హోటల్ వర్కర్సు యూనియన్ కార్యకర్తలపై రిపోర్టులు

శ్రీకాకుళం, జనవరి 28

శ్రీకాకుళం హోటల్ వర్కర్సు యూనియన్ ఏర్పడి కొద్దిరోజులే అయినా బాగా బలపడి గణనీయమైన కార్యక్రమాలు కొనసాగిస్తున్నది. వర్కర్సులో ఐక్యత పెరగటం ఉద్యమం అభివృద్ధి చెందటంతో హోటల్ యజమానులకు గంగవెఱులెత్తింది. దానితో కార్యకర్తలను అన్యాయంగా అనేక యుక్కటుకు గురిచేస్తున్నారు. జనవరికి యూనియను ఏమీ చేయలేకపోయారు.

ఉద్యమాన్ని చీల్చేందుకు అధికారులూ కార్యకర్తలపై తప్పుడు రిపోర్టులూ, నేరారోపణలు చేసి పోలీసు స్టేషనుకు రిపోర్టులు పెడుతున్నారు. వీటిపై దర్యాప్తు చేయకో యూనియన్ కార్యకర్తల్ని శ్రీకాకుళం టవున్ పోలీసు స్టేషనులో నిర్బంధిస్తున్నారు. ఈ నిర్బంధ ఉద్యమం యీనెల 27 వ తేదీలో ప్రారంభమైంది. టవున్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ హోటల్ యజమానుల అండదండలతో యూనియన్ నాయకులను రోడ్ల మీదనే విచ్చలవిడిగా దూషణ చేయటం గమనార్హం. వీటి విషయమై యూనియన్ నాయకులు శ్రీ డి. కృష్ణమూర్తి పోలీసు స్టేషనులో ఫిర్యాదుచేయగా "అబ్బే ఏమీలేదు యజమానులు రిపోర్టులు పెట్టారు. మేము దర్యాప్తు జరుపుతున్నాం" మంటున్నారు. ప్రభుత్వం వెంటనే వీటి విషయమై తగు చర్యలు తీసుకోవాలి.

సీసాకిరసనాయిల్ ముప్పావులా; శేరువుప్పు ఎనిమిదణాలు

పేదల బ్రతుకులను మరింత క్రుంగదీస్తున్న ఏజన్సీప్రాంతపు ధరవరలు

అడ్డతీగల, జనవరి 28

అతి పేద ప్రాంతమైన ఏజెన్సీలోని జీవితావసర వస్తువుల ధరలు ఆ ప్రాంత ప్రజలను మరింత క్రుంగదీస్తున్నాయి. అక్కడ సీసా కిరసనాయిల్ ముప్పావులా అనీ, శేరు ఉప్పు ఎనిమిదణాలనీ, అగ్గిపెట్టె రెండణాలనీ అడ్డతీగెల ఏజెన్సీ రైతు సంఘ కార్యదర్శి శ్రీ హనుమంతు సత్యనారాయణగారు గుర్తెడు సెంటరుకు చెందిన రైతుసంఘ సమావేశంలో వివరించారు.

తూర్పు గోదావరిజిల్లా అడ్డతీగెల సమితికి చెందిన గుర్తేడు సెంటరు ఏజెన్సీ రైతు సంఘ సమావేశం శ్రీ సెరమకోట రామి రెడ్డి గారి అధ్యక్షతను ఇటీవల గుర్తేడులో జరిగింది.

అడ్డతీగెల సమితి ఏజెన్సీ రైతు సంఘ కార్యదర్శి శ్రీ హనుమంతు సత్యనారాయణ మాట్లాడుతూ యిలా అన్నారు:

ఆంధ్రదేశం మొత్తంమీద ఈ ప్రాంతంలో జరిగే మోసాలు మరెక్కడా నేను చూడలేదు. కూరుకు దిన్నయ్య అనే రైతు అప్పు తీర్చలేదని, అతనికి పెట్టుబడి పెట్టిన షాపు కారు అతనిని ఈ సంవత్సరం పొలం పూడ్చుకోనివ్వలేదు. వీరు పడ్డ ఆ పొలాన్ని నేను స్వయంగా చూచాను. ఈ రెండు రోజులు నుంచి నేను నడిచి వస్తున్న ఈ 50 మైళ్ళ ప్రాంతములోపల కొండవాగులవద్ద దిగువన వందల మంది రైతాంగం హాజరయ్యారు. వరి మైళ్ళు కూడా కొండలు దాటి 30 సంవత్సరములు వృద్ధులు ఈ సమావేశానికి ఎంతో ఉత్సాహంగా హాజరయ్యారు.

ఎర్రగొండలో బహిరంగ సభ

వట్టిగెడ్డ యర్రగొండలో జనవరి 20 రాత్రి వంతాయితీ అధ్యక్షులు శ్రీ రోలుపల్లి సుగ్గయ్య గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ హనుమంతు సత్యనారాయణ ఏజెన్సీ రైతు సంఘ కార్యక్రమాన్ని వివరించి ఈ ప్రాంతములో రెడ్డి సంఘం, వాల్మీకి సంఘం అని పేరుపెట్టి దూస్వాములు రైతాంగాన్ని రెండు వర్గాలుగా చీల్చాలనిచేసే ప్రయత్నాన్ని ప్రజలందరూ ఎదుర్కొనాలి, అదనపు పన్నులభారం గురించి పిబ్రవరి నెలలో జరగబోయే సత్యాగ్రహాన్ని ఏజెన్సీ ప్రజలందరు జయప్రదం చేయాలని ఉద్బోధించారు.

కొండరలో రైతు సంఘం ఏర్పాటుచేసుకొనుటకు సభకు వచ్చిన 200 మంది ప్రజలు తీర్మానించుకున్నారు.

కోటపర్రగొండ సెంటరు రైతుసంఘ వార్షికోత్సవం

కోటపర్రగొండ, సెంటరు రైతుసంఘ ప్రదమ వార్షికోత్సవం శ్రీ పెడుగ్ల మల్లికార్జున గారి అధ్యక్షతను రేగిడిపాలెంలో ఈనెల 25వ తేదీన జరిగింది. శ్రీ హనుమంతు సత్యనారాయణ ఏజెన్సీ రైతుసంఘ కార్యక్రమాన్ని వివరించి, అధిక వస్తులు, అదనపు ధరలుగురించి వివరించి, ఐక్య కార్యావరణ సమితి ద్వారా పిబ్రవరి నెలలో జరగబోయే సత్యాగ్రహాన్ని ప్రజలంతా బలపర్చాలని కోరారు.

ఈ వంతాయితీకి "నందుల గర్జ" కాలవ రాము, పెద ఉలెంపాడులో ఒక మంజూ, ఒక అడోతు కావాలని తీర్మానించుకొని, సింహాద్రి పాలెం, ఎర్రగొండ, తుందర్తి, చిన ఉలెంపాడు మొదలైన గ్రామాలనుండి వచ్చిన 100 మంది కి గురుతో ఒక కమిటీని ఎన్నుకున్నారు.

మల్లవరం-మావుళ్ళు మహిళా సమావేశం

మల్లవరం-మావుళ్ళు రామరాజు గ్రంథాలయంలో నిమ్మలపాలెం, దువ్వుపాలెం గ్రామాలనుండి వచ్చిన సుమారు 40 మంది మహిళలకు, కన్నావరంనుండి వచ్చిన అపీ పెంటా పుమెన్ వెల్‌ఫేర్ ఆఫీసర్ శ్రీ మతి కె. రుక్మిణిగారు స్త్రీల సదుపాయాలుగురించి చేపట్టిన కార్యక్రమంగురించి జనవరి 24 న వివరించారు.

హైద్రాబాద్

22 వ తేదీన గవర్నమెంట్ మల్టీపర్పస్ హైస్కూలులో హైద్రాబాద్ జిల్లా హిందీ ప్రచార సభ మండలి వర్షసభ్య సమావేశము శ్రీ మధుసూదన్‌జీ దతుర్వేది అధ్యక్షతన జరిగింది.

దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్రకు ప్రచారక మండలి సభన ప్రతినిధులుగా శ్రీ దవాకుల నరసింహమూర్తి, శ్రీ ఆంధ్రకవి అప్పన్నశాస్త్రి, శ్రీ చిమ్మపూడి వేంకట సుబ్రహ్మణ్యం, శ్రీ ఏ. పాండురంగం, శ్రీ ఉదయ ప్రకాశ్ జయస్వాల్ ఎన్నుకొనబడిరి.

విశాఖజిల్లా యువజనోత్సవాలు

అనకాపల్లి, జనవరి 27

విశాఖజిల్లా మూడవ యువ జనోత్సవాలు జనవరి 16 నుండి 22 వ తేదీ వరకు వైభవంగా అనకాపల్లి శ్రీకాశీవిశ్వేశ్వరాలయమువద్ద నిర్వహించబడిన "గురజాడ నగరు"లో జరిగాయి. గురజాడ నగరుకు సింహద్వారం "గరికిపాటి రాజారావు గేటు"గా ఏర్పరచారు.

మొదటినాడు వర్తక సంఘ అధ్యక్షుడు శ్రీ కాటికొండ నూకయ్య శ్రేష్ఠిగారు "గురుజాడ నగరు"ను తెరచారు. పెంటకోట వెంకట రమణయ్యగారు ఎం. ఎల్. ఏ. "స్వాతంత్ర్యం శాంతి-అభ్యుదయం" అనేజెండాను గురుజాడ నగరులో ఏగురవేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ శంకరరావు దేశాయిగారు బ్యాడ్‌మింటన్ ఆటకు ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ దాడి లోగలింగనాయుడుగారు చెదురుగురు (కబడ్డీ) ఆటకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ గుడివాడ నరసింహమూర్తిగారు (కౌన్సిలరు) వాలీబాల్ ఆటకు ప్రారంభోత్సవం చేశారు.

ఉదయం 9 గం॥ నుండి 12 గంటల వరకు ఆటల పోటీలున్నూ, మధ్యాన్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మరల ఆటల పోటీలున్నూ రాత్రి 8 గంటల నుండి 1 గంట వరకు నృత్యం పోటీలున్నూ ప్రతిరోజూ జరిగాయి. చిత్రలేఖనం పోటీ నిర్వహించబడింది. వక్తృత్వ పోటీ, వ్యావర్తన, సంగీతం-హైజంపు, లాంగు జంపు, షాట్‌పుటు, రన్నింగ్ తదితర స్పోర్ట్స్ పోటీలు జరిగాయి. 18, 19, 20 తేదీలలో ఫుట్‌బాలు ఆటపోటీలు జరిగాయి. మొత్తం ఆటలన్నింటిలోను నోటీలో 668 మంది యువకులు ఆత్యుత్సాహముతో పాల్గొన్నారు.

అట్టడుగున పడిపోయిన కళలను వెలికి తీయుటకు యువకులకు ఉత్సాహమిచ్చి నూతన చైతన్యం కల్గించుటకు ఇలాంటి యువజనోత్సవాలు ప్రతి తాలూకాలోను, జిల్లాలోను, గ్రామాలలోను జరగాలని వక్తలు అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఇంత వైభవంగాజరిగే ఉత్సవాలు చాలా అరుదని వీటిని నిర్మాణయుతంగా ఇంకా అభివృద్ధిచేయాలని ఉద్బోధించారు. తరువాత శ్రీ కె. గోవిందరావు ఎం. ఎల్. ఏ. విశేషతను బహుమతులు నందారు.

నాటికలో ప్రదమ బహుమతి విజయనగరం ప్రజానాట్యమండలివారిచే ప్రదర్శింపబడిన "అరదండాలు"నాటికకున్నూ, ద్వితీయబహుమతి అనకాపల్లి విజయ వెంకటేశ్వర కళానిలయం వారి "పతిత" నాటికకున్నూ, తృతీయ బహుమతి శ్రీ కోట సత్యనారాయణ పార్టీవారి "వార పలితాలు" నాటికకున్నూ ఇవ్వబడ్డాయి.

ఉత్తమనటుని బహుమతి అరదండాలు లో వ్యాప్రుప్పగా నటించిన ఎం. బాబూరావుకు, రెండవ బహుమతి "పతిత"లో రజనీశాంత్‌గా నటించిన వి. కృష్ణమూర్తికి ఉత్తమ నటిగా "పతిత"లో లలితా రాణీ పాత్రధారుడు శ్రీ ఆర్. వి. రమణారావుకు, ఉత్తమ హాస్య నటుడుగా "వార పలితాలు"లో గుమాస్తా పాత్ర వాడుడికీ, రంగాజంకరణలో పి. ఎం. టి. ఎల్. కాలేజి విద్యార్థుల "సగ" నాటికకు, రెండవ బహుమతి అనకాపల్లి సోదర కళామండలివారి "పశ్చాత్తాపం" నాటికకు ఇవ్వబడినవి.

మయనశ్ ఏకపాత్ర పోటీలో ప్రదమ బహుమతి శ్రీ దాట్ల సత్యనారాయణవర్మకు (చాదవాడ), రెండవ బహుమతి శ్రీ ఆర్. సన్యాసినాయుడు (విజయనగరం)కు, మూడవ బహుమతి శ్రీ వి. అచ్యుతరావు (పురుషోత్తంపురంవారికి), ప్రత్యేక బహుమతి ఎం. అప్పారావు (విజయనగరం)కు యిచ్చారు. "హరిశ్చంద్ర" ఏక పాత్ర పోటీలో శ్రీ వారణాసి శ్రీహరిరావు (దోసూరు)కు, రెండవ బహుమతి శ్రీ కమిమయూర్ (అనకాపల్లి)కి ఇవ్వబడింది.

మరికొన్ని వలితాలు:

చెరుగుడు: శివరామ్‌టీము అనకాపల్లి. రన్నర్స్‌గా విశాఖపట్నం ఆంధ్రా యువజన్ చెడ్ క్లబ్.

వారిదారి: విశేషము శతరంజీటీం, అనకాపల్లి. రన్నర్స్‌గా విజయా స్పోర్ట్సుక్లబ్. బోడవరం.

బ్యాడ్‌మింటన్: కన్యకా పరమేశ్వరీయ టీం అనకాపల్లి, రన్నర్స్‌గా మున్సిపల్ ఎంప్లాయిస్ అనకాపల్లి.

కేరమ్స్ డబుల్స్: యువజన యూనియన్ విజయనగరం, రన్నర్స్‌గా ఎయిట్‌స్టార్స్‌క్లబ్ విశాఖపట్నం.

కేరమ్స్ సింగిల్స్: యువజన యూనియన్ విజయనగరం, రన్నర్స్‌గా పి. విశ్వేశ్వరరావు విశాఖపట్నం.

ఫుట్‌బాల్: విన్నర్స్ క్లబ్ కామానుజ (విశాఖపట్నం) రన్నర్స్‌గా ఎయిట్ స్టాప్స్ క్లబ్ విశాఖపట్నం.

వక్తృత్వం: ప్రదమ బహుమానం పి. కృష్ణారావు ఎ. ఎం. ఎ. ఎల్. కాలేజి. ద్వితీయ బహుమతి: బి. ఎల్. పి. వి. నర్సింహమూర్తి

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష

హైద్రాబాదు, జనవరి 28

దిగువతెల్పిన సంఖ్యలవారు అక్కడ పేర్కొన వరీక్షలలో నుత్తీర్ణులయ్యారు.

జైల్ టెస్టు భాగం 1.

1. ఇండియన్ సివిల్‌కోడ్: 3629 948 మంది 51 4590 7319.

క్రిమినల్ ప్రాసీజర్ కోడ్: 3629 948 మంది 51 4588 87 90 90 7318.

3. జైలు నిర్వహణకు సంబంధించిన నియమాలు. నిబంధనలు: 3629 948 49 51 4588 87 7319.

వ్యవసాయశాఖ టెస్టు

3131 32ఎ 34 86 90 91 298 300 462 66 645 46 47 48 49 51 52 54 55 4072 75 76 78 79 80 81 83 86 88 90 91 93 94 96 97 99 100 101 102 102-ఎ 104 105 105-ఎ 109 109-బి 862 66 67 68 69 70 71 73 74 75 76 93 94 95 95-ఎ 98 90 92 93.

5145 52 53 278 79 80 81 82 84 654 54-ఎ 56 57 62 64 65 66 67 70 73 917 22 23-ఎ 25.

6305 06 08 09 13 14 516-ఎ 20 21 23 26 35 40 41 42 43 861 85 894 98 900 02 03.

7207 10 12 14 15 17 18 879 80 86 88 90 93 94 95 96.

4087 6522 సంఖ్యల వలితాలు తర్వాత

అనకాపల్లి, తృతీయ బహుమతి: డి. వి. కృష్ణారావు గజపాలెం.

చిత్రలేఖనం: ప్రదమ బహుమతి: పి. అప్పారావు, ఎస్. జి. విజయనగరం. ద్వితీయ బహుమతి: వి. వి. రమణమూర్తి అనకాపల్లి.

వ్యాసరచన: ప్రదమ: పి. ఎస్. వి. సుబ్రహ్మణ్యం. అనకాపల్లి. ద్వితీయబహుమతి, పై. వి. ఎస్. సత్యనారాయణ, అనకాపల్లి.

మ్యూజిక్: ప్రదమ: ఎస్. ఎస. ప్రకాశరావు. ద్వితీయ: పి. బ్రహ్మానందం.

హైజంప్: ప్రదమ: నాయుడు. అత్యుత్తమపురం. ద్వితీయ: చక్రబ్రహ్మణ్యం. అనకాపల్లి.

లాంగ్‌జంపు. ప్రదమ స్థానం అత్యుత్తమపురం ద్వితీయ కె. అప్పారావు అనకాపల్లి.

షాట్‌పుట్ ప్రదమ: రిక్షాపుల్ విశాఖపట్నం ద్వితీయ అనకాపల్లి స్పోర్ట్స్ క్లాబ్.

రన్నింగ్ ప్రదమ: పి. బాబ్జీరావు ఎయిట్ స్టార్సు విశాఖపట్నం.

ద్వితీయ పి. శాస్త్రిరావు క్లబ్ రామానుజ విశాఖ అందరికీ వెండి కప్పులు బహుకరించబడినవి. ఇవిగాకుండా ఆటలలో మంచి నిపుణత కల్గినవారికి కూడా వెండికప్పులు బహుకరించబడింది.

చెరుగుడు: ప్రత్యేక బహుమతులు, శంకరమహల్, శివకాలేజీ, శేర్‌మ్యాన్: పి. అప్పారావు, మునగపాక. బ్రహ్మం అనకాపల్లి. శాకారి అప్పారావు, అనకాపల్లి.

తుమెట్స్: కాట్టు అయ్యకాపురం.

బ్యాడ్మింటనమితి వారిచే అజరత్న "ఆశీర్వాదం" అనే నాటిక అతిరమ్యంగా ప్రదర్శింపబడినది. పి. మేలాఖాన్ "అప్పాజీ" ఏకపాత్రాభినయం నటించిన తదుపరి వందన సమర్పణతో యువజనోత్సవాలు ముగిశాయి.

(పి. వి.)

ఈనెల 18 న శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కాలేజి సాంస్కృతికోత్సవ సందర్భమున "మహారథి కర్ణ" అను నాటకము దిగ్విజయముగ ప్రదర్శింపబడింది. కథయిత శ్రీ నిడుమోలు వెంకటసుబ్బారావుగారు, తదితర అధ్యాపక శ్రేష్ఠులు, పెద్దలగు పొరుగు నాటక ప్రదర్శనమును శ్లాఘించారు.

ప్రకటింప బడకాయి.

ఉర్దూ అనువాదం

8086 87 90 91.

హిందీ అనువాదం టెస్టు

అభ్యర్థులెవ్వరూ పాస్ కాలేదు.

తెలుగు అనువాదం టెస్టు

8196 8607 8068 8068 8072 8076 8077 8079 8083 8085 10153 10413 10414 10415 10416 11791.

ఒం

శుక్రవారం

రేడియో

శనివారం, ఫిబ్రవరి 1

శక 1885 మాఘ 12

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం; 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం. వా: 6-45 భక్తికంజని. శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా. 7-15 సంగీత శకలం; 7-40 వాద్యబృందం. 8-00 అం వా: 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పొట్టూరి ఎ. శి బాలసుబ్రహ్మణ్యం, 9-00 సమాప్తి.

ప్రత్యేక కార్యక్రమము

మ ధ్యాహ్నం 10-00 రన్నింగ్ కామెంటరీ, 12-05 సమాప్తి.

12-30 హై. రిలే, 1-00 రేడియో కళాశాల; 1-30 వాక్సుధా-వ్యాఖ్యానములు, 1-40 హిం. వా: 1-50 తె. వా, 2-00 బొమ్మరిల్లు. 3-00 క్రికెట్ కామెంటరీ, 4-40 సమాప్తి.

సాయంత్రం 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థులకు, 7-00 తె. వా. 7-15 గ్రామస్థులకు; 7-30 నేటి అత్యవసర పరిస్థితులలో మహిళల కర్తవ్యం కె అచ్చమాంబ ప్రసంగం. 7-40 గానమృత, 8-00 పిల్లల సంగీతం, 8-30 తి. రిలే, 8-40 లలితసంగీతం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం. వా, 9-15 ఆంగ్లమున. 9-25 ఎల్లెపాట. 9-30 తి. రిలే; 11-00 అం. వా 11-05 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వికరణ. 6-40 అం. వా: 6-45 పి. రిలే, 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె. వా. 7-15 సంగీత శకలం: 7-30 బృందగానం: 7-45 దేశభక్తి పాటలు (హిందీ). 8-00 అం. వా. 8-15 వి. వలె. 8-30 వి. వలె: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం 10-40 రన్నింగ్ కామెంటరీ: 12-05 సమాప్తి.

12-30 కార్మికులకు; 1-00 వి. రిలే, 1-30 వాద్యచిత్రం, 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 హై. వి. వలె. 2-10 ఉ. వా: 2-20 హై. వి. వలె 2-30 సమాప్తి.

4-05 క్రికెట్ కామెంటరీ, 4-40 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం.వా. 6-15 ప్రస్తుతాంశం: 6-20 నవరస (ఉర్దూ). 7-00 తె. వా. 7-15 తవ్వాలి; 7-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 7-30 హై. వి. వలె. 7-40 చిత్రసీమ, 8-00 ప్రసంగం (ఉర్దూ): 8-10 హై. వి. వలె; 8-30 రేడియో న్యూస్‌రీల్. 8-40 విరామ సంగీతం: 8-45 పరిచయ వక్తలు: 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం. వా. 9-15 ఉ. వా: 9-30 తి. రిలే. 11-05 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా. 6-45 మంగళగానం, 7-00 తె. వా: 7-15 సుప్రభాతం. 7-30 సం. ఎ. వలె; 8-00 అం. వా: 8-15 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

41.96 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 1-00 మ. ఎ. వలె; 1-30 అం. వా: 1-40 గీతమంజరి. 1-50 తె. వా: 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా: 6-05 మద్రాస్ ఎ వలె. 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 వేణువు. 7-00 తె. వా. 7-15 సంగీతమాల. 7-30 నాటక (తమిళం). 8-00 మ.ఎ.వలె. 8-30 జల్పకం. ఘనప్రహ్మణ్యం: 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం వా. 9-15 ఆంగ్లమున. 9-30 ఆంగ్లప్రసంగం. విరామ సంగీతం. 8-45 పాశ్చాత్య సంగీతం. 11-05 సమాప్తి - జనగణమన.

విశాఖపట్నం

వాతావరణ అనౌన్స్‌లోవున్న తె. కె. డి. ఎం. క్లబ్బు 18 వ వార్షికోత్సవం జనవరి 26 వ తేదీన జరిగింది. కాపవనత్యుత్సవ శ్రీ ఎ. వి. భానోజీరావు అధ్యక్షత వహించారు.

సాయంకాలం క్లబ్బుసభ్యులు 'సాలిగూడు' నాటికను ప్రదర్శించారు.

వ్రేడ్ యూనియన్ కార్యకర్తలుగా బయటివారుండటం అనవసరమా?

నేడు కార్మిక సమూహాలలో కార్మికేతరులు ఉండనవసరం లేదని కొన్ని వాదనలు బయలుదేరుతున్నాయి. బయటివారు యూనియన్లలో ఉండడంతో రాజకీయాలు యూనియన్లలో ప్రవేశిస్తున్నాయనీ, తత్ఫలితంగా వివిధ రాజకీయ ధోరణులమధ్య యూనియన్‌లలోరగిపులు బయలుదేరి కార్మికులలో చీలికలు వచ్చే సమయం జరుగుతుందనీ చెబుతున్నారు. ఇంకేకాదు, బయటివారు యూనియన్‌లు నడవడాన్ని యజమానులు వ్యతిరేకిస్తున్నారు గనకనూ, ముఖ్యంగా కార్మికవర్గ రాజకీయ పార్టీవారు (కమ్యూనిస్టులు) యూనియన్‌లు నడిపితే యజమానులతోడాటు, ప్రభుత్వం కూడా కక్ష వహించి, ఆ యూనియన్‌కు, అందలి సభ్యులకు వ్యతిరేకంగా పనిచేస్తుంది గనుకనూ బయటివారు అనగా కమ్యూనిస్టులు ఉండరాదనే వాదనలుకూడా వున్నాయి.

ఈ వాదనలను పరిశీలిద్దాం. మొదట తెలుసుకోవలసిన విషయమేమంటే, ఏ పరిశ్రమలో, లేకపర్వీస్‌లో, లేక వ్యాపారసంస్థలో యూనియన్ ఏర్పడితే, ఆకార్మికులందా అంగీకరిస్తేనే, ఆ యూనియన్‌లో బయటివారుఉండడం పనేది తటస్థిస్తుంది. లేకపోతే లేదు. బయటివారు ఉండరనేనేది. సభ్యులంతాకలిసి (కమిటీ మెజారిటీ) ఎన్నుకొనడంద్వారా జరగవలసిందే గాని, బయటివారు తమంత తాము కార్మికుల నెత్తిని కూర్చుంటామంటే, జరిగేదికాదు.

ఒక యూనియన్‌లో బయటివారి అవసరం ఉందా లేదా అనేది, ఆ యూనియన్ ఎరిస్థితులనుబట్టి ఉంటుంది. ఆ పరిశ్రమలో ఆ కార్మికులకు గల హక్కులను, బాధ్యతలను అధ్యయనంచేసి, వారి కోర్కెలు సంపాదించడానికి, తగిన విజ్ఞానం, విద్యా గలిగి ఆ యూనియన్‌ను నడపగల సమర్థులు ఉన్నారా లేరా అనేదానిని బట్టి బయటివారి అవసరావసరాలు నిర్ణయించుకోవలసియుంటుంది. ఒకవేళ అట్టివారున్నా, వారికి మానేజిమెంటుతో ధైర్యంగా వ్యవహరించగలశక్తి, కార్మికుల మనోభావాలను, యజమానుల భయభ్రాంతులను, ప్రభుత్వ విధానాలను అరంచేసుకుని, కార్యసాధనకు కావలసిన మార్గాలను నిర్ణయించుకోగల శక్తి ఉండాలి. వీటికోడాటు తోటి కార్మికులయొక్క సమాజంయొక్క శ్రేయస్సుకు, తాను పరిశ్రమలో పనిచేసే కొద్ది గంటలకుమించి, ప్రతిరోజూ కొన్నిగంటల కాలం వినియోగించాలనే త్యాగం, దీక్ష, నిస్స్వార్థత కలిగియుండాలి. ఈ కృషిలో తన ఉద్యోగం పోయేస్థితి వచ్చినా, వెనుదీయని వారై ఉండాలి.

పైలక్షణాలు గలిగినవారు అయా పరిశ్రమలోని కార్మికులలో లభించినపుడు, ఆ యూనియన్‌లో బయటివారు కార్యకర్తలుగా ఉండవలసిన అవసరం ఉండదు. ఒకవేళ ప్రాథమిక దశలో బయటివారి అవసరం ఏర్పడి నప్పటికీ క్రమేపీ, వారి అవసరం లేదని కార్మికులు అభిప్రాయపడినపుడు, అట్టివారు ఆ యూనియన్‌లనుండి తొలగడం శ్రేయస్కరం.

అనుభవజ్ఞతకున్న ఆవశ్యకత

అయితే నేటి వాస్తవ పరిస్థితులు పరిశీలిస్తే మనదేశంలో కార్మిక వర్గానికి ఆ స్థాయి ఇంకా రాలేదనేది స్పష్టం. మనదేశం పారిశ్రామికంగా యింకా వెనకబడి ఉన్నదనే చెప్పాలి. స్వతంత్రం వచ్చిన తర్వాత, వ్రణాశికల నాధారంగా చేసుకొని పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు నేడు వేయడంజరుగుతోంది. అందువల్ల నేడు మనదేశాన్ని యింకా ప్రధానంగా వ్యవసాయిక దేశంగానే చెప్పుకోవాలి. 40 కోట్లు జనాభాగల మనదేశంలో పారిశ్రామిక కార్మికులు 1 కోటిమందికి లోపుగానే ఉన్నారనేది వాస్తవం.

ఇదిలా వుండగా, విద్యా విజ్ఞానాల విషయంలో కూడా మనదేశం వెనుకబడి ఉన్నది. నిర్బంధ ప్రాథమిక విద్య కూడా మనకు అమలుజరుపలేక పోవడం, శాస్త్రీయ విజ్ఞానానికి సంబంధించిన, చదువులు, పుస్తకాలు, నేటికి యింగ్లీషు భాషలోనే వుండడం, ప్రభుత్వ వ్యవహారాలన్నీ నేటికీ యింగ్లీషు భాషలోనే నడుస్తూండడం దీనికి ప్రబల కారణాలు. ముఖ్యంగా పారిశ్రామిక కార్మికులలో కూడా నూటికి 5 మందికి మించి చదువుకున్న వారు లేరనే చెప్పాలి. వారిలో యింగ్లీషు పరిజ్ఞానం కలవారు యింకా తక్కువ. నైపుణ్యం. అతి నైపుణ్యం గలిగి ఆధునిక పరిశ్రమలలో పని చేసే వారిస్థితి కూడా యీ విధంగానే ఉన్నది

మనదేశపు వ్రేడ్‌యూనియన్ ఉద్యమంలో వెనుకబడిన పద్ధతులలో పనిచేసేవారికి అసంపూర్ణ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు సీజన్ కార్మికులకు సంబంధించిన యూనియన్‌లు మెండుగా వున్నాయి.

ఉదా. మునిసిపల్ కార్మికులు, రిక్షాకార్మికులు, హమాలీలు బియ్యపు ఫ్యాక్టరీ కార్మికులు, రోడ్డుకూలీలు, పుగాకు కార్మికులు, చేతివృత్తుల వారు మొదలగు వారికోసమైన సంఘాలు దినికోడాటు ప్రింటింగ్ ప్రెస్‌లు పొగాకులు మొదలగునవి తీసుకుంటే 4 గురు లేక 5 గురితో పనిచేసేవికూడా ఉన్నాయి. మరొక ముఖ్యవిషయమేమంటే, దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోంది. ఇట్టి స్థితిలో, యజమాని వెదిరిస్తే యూనియన్‌లో చేరని కార్మికులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారనే విషయంకూడా గమనంలోనికి తీసుకోవాలి

పైవాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్నపుడు, వ్రేడ్‌యూనియన్‌ల నిర్మాణం, వాటి నిర్వహణ శేషలం అయా పరిశ్రమలు, సర్వీసులలోని కార్మికులతోనే జరిగితీరుతుందని ఎవరైనా శేలభిప్రాయపడి అదిపొరబాటు.

1962 చట్టంలో కలిగిన అవకాశం

అందువల్లనే 1926వ సంవత్సరంలోవచ్చిన వ్రేడ్‌యూనియన్ చట్టంలో, ప్రతియూనియన్ యొక్క కార్యనిర్వాహకవర్గంలో కార్మికులు కనివారు, ఆ యూనియన్‌లకు సహాయపడే నిమిత్తం ఉండడానికి అవకాశం కలిగింపబడింది. నేటికి చట్టరీత్యా యూనియన్‌ల కార్యనిర్వాహకవర్గాలలో సగంమందికి మించకుండా ఆయా ఎరిశ్రమల్లో కార్మికులు కాని వారు ఉండవచ్చు.

అయితే కార్మికేతరులు యూనియన్‌లకు నాయకులుగా వుంటే యజమానులు ఆంగీకరించరు గనక బయటివారు అక్కరలేదు. అనే వాదన ఉంది.

యజమానులు బయటివారిని అంగీకరించక పోవడం యదార్థమే. బయటివారు యూనియన్ నాయకులుగా వుంటే కార్మికులను మోసంచేసి వారి మితిలేని లాభాల కృషిని తీర్చుకోడానికి, వారిని భయపెట్టి లొంగదీసుకోవడానికి, యూనియన్‌లోని ముఖ్య కార్యకర్తలుగా వున్న కార్మికులకు, స్పెషల్ ఇంక్రిమెంట్లు స్పెషల్ ప్రమోషన్లు యిచ్చి, వారిని లోబరచుకొని మిగిలిన కార్మికులందరి గొంతుకలు కోయడానికి అవకాశం వుండవనే భయంతోనే, యజమానులు కార్మికేతరులను యూనియన్ నాయకులుగా అంగీకరించరు. బయటివారున్నయూనియన్‌లతో మాట్లాడడానికి నిరాకరిస్తారు. కార్మికులపై కక్షతో వ్యవహరించి, భయపెట్టి బయటివారిని తొలగించేవరకు పూరుకోరు.

బయటివారు ఉండాలనే దీక్షతోకార్మికులంతా ఎడురుతిరిగే పరిస్థితి వచ్చినపుడు, ఆనబయటివారు ఎటువంటివారు ఉండాలో యజమానులకు నూదనవిస్తారు. యజమానులకు అనుకూలంగా వుండేవారిని, నేడు దేశంలోవున్న పెట్టుబడిదారీ ప్రభుత్వ కనుసన్నలలో మెలిగేవారిని నాయకులుగా స్వీకరించమని కార్మికులకు సలహారిస్తారు. ప్రచారం చేయిస్తారు. కార్మికులు యీ సలహాలను కూడా పాటించకపోతే చివరకు తమకు భయపడి లొంగేవారితోనూ, లంచాలకులోబడేవారితోనూ, వేరేసంఘం పెట్టించి యీ సంఘాన్నిగుర్తించినట్లు ప్రకటించి, యీ సంఘంతో అగ్రిమెంట్లు చేసుకుంటూ, కార్మికులను నష్టపరుస్తూ వుంటారు. యజమానులు, ఈవిధంగా యజమానులే కార్మిక సంఘాలు ఆర్గనైజర్లుగా, నాయకులుగా వ్యవహరించడం కూడ మన దేశంలో ఒక లక్షణంగా తయారైంది. అందువల్ల బయటివారు కార్మిక సంఘాలలో వుండరాదనే యజమానుల వాదన యజమానుల లాభాపేక్షగాని కార్మికులప్రమోజనానికి కాదనే విషయం నిర్వివాదాంశం. బయటివారితో రాజకీయాలు ప్రవేశిస్తాయనే వాదన పరిశీలిద్దాం.

మానవ సమాజం వివిధదశలలో ఏదోఒక రాజకీయదృక్పథంతోనే ముందుకు సాగుతూ వుంటుంది. అదేనమయంలో తద్విరుద్ధమైన వివిధరాజకీయ భావాలుకూడా ప్రచారంలో ఉండకతప్పదు. సమాజంలో ప్రతిమనుషుడు యీ విధంగా ఆయాదశలలో ప్రచారంలో ఉన్న వివిధ రాజకీయ భావాలలో ఏదోఒకదానినే చైతన్యయుతంగానో, చైతన్యరహితంగానో ఆకర్షింపబడేవుంటారు. ఈసందర్భంలో ఒకేకుటుంబంలోని నల్గురు, పాలుగు రాజకీయ భావాలనే ఆకర్షింపబడిన సందర్భాలు కూడా ఉన్నాయనేది మనం మరువరాదు.

కార్మికులు కూడా మానవులే గనకవారిపై కూడా, ఆదశలో సమాజంలోవున్న వివిధ రాజకీయ భావాల ప్రభావం వారిపై ప్రతినిత్యం పడుతూనే వుంటుంది ఏదోఒక రాజకీయ భావంచే ప్రతి ఒక్క కార్మికుడూ ఆకర్షింపబడే వుంటారు. సహజంగా తన ప్రమోజనాలను కాపాడే రాజకీయభావాన్ని, ధ్యేయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచించడం, పనిచేయడం జరుగుతుంది.

కార్మికులకు సంబంధించిన వివిధ సమస్యలపై తర్కల్లో ఆ రాజకీయ భావాలు ప్రస్ఫుటంగా బయటపడుతూనే వుంటాయి.

అయితే కార్మికేతరులు యూనియన్ నాయకులుగా వున్నపుడు, వారి రాజకీయ భావాలుగల కార్మికులకు బలంతేకూడదానికి అవకాశం లభించవచ్చు. అంతేగాని, కేవలం బయటివారితోనే రాజకీయాలు కార్మికులలోనూ, కార్మిక సంఘాలలోనూ, ప్రవేశిస్తాయనడం పొరపాటు. అందువల్లకార్మికులనురాజకీయాలకు దూరంగా వుంచడానికి క్రమపడితే అదంతావ్యర్థకాకమానదు. రాజకీయాలకుదూరంగావున్నామని చెప్పుకునేవారు నడిపే కార్మిక సంఘాలలోని కార్మికులు కూడా రాజకీయాశయాలతో వివిధ సమస్యలపై యూనియన్ సమావేశంలో తర్కలు జరపడం అందరకు తెలిసినవిషయమే. ఈ చర్చలసందర్భంలోవివిధ రాజకీయభావాలకు రాణిచేసి, అట్టి నాయకులు యూనియన్‌లో ఐక్యత కాపాడడానికి తీర్మానాలు వేయడం కూడా జరుగుతూనే వుంది. కార్మికులు ఐక్యంగా వుండేవే వారి ప్రయోజనాలు కాపాడ జరగాలు కాబట్టి యిది తప్పనిసరి అవుతోంది. కార్మికులలో గల యీ వివిధ రాజకీయభావాల మధ్య సైద్ధాంతిక ప్రశ్నోపించినపుడు, ఒక సంఘం వివిధ సంఘాలుగా చీలడం కూడా జరుగుతోంది. ఇది అందరి అనుభవంలో వున్న విషయమే.

బయటివారు పద్దసడంలో వున్న అసలు కిటుకు

అసలు విషయమేమంటే బయటివారు పద్దు అనడంలో కమ్యూనిస్టులు పద్దు అనే వాదన అంతర్భూతమై యున్నది.

పెట్టుబడిదారీవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నేటి ప్రభుత్వం, యజమానులు, ముఖ్యంగా ప్రభుత్వ ప్రత్యక్ష రాజకీయాలవారు, ముఖ్యంగా కార్మికవర్గ రాజకీయాలవారు యూనియన్‌లను నడిపితే సహించరు.

ఇది పెట్టుబడిదారులయొక్క, వారికి ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వంయొక్క సహజలక్షణం. యజమానులు, ప్రభుత్వంహూడా, కార్మికవర్గ రాజకీయాల నడుపరించే, కార్మికేతరులనే కాకుండా, తమ పరిశ్రమలలో పనిచేసే కార్మికులను కూడా సహించరు. కార్మికవర్గ రాజకీయ కీయాలా, లేక చెమటోడ్చి కష్టించి సంపదను సమాజం కొరకు ఉత్పత్తి చేస్తూ, సమాజంలో నూటికి 95 మందిగా వున్న, క్రామిక వర్గ రాజకీయాలా, ఏది వ్రేడ్ యూనియన్‌లు అవలంబించాలి అనేదే ప్రధాన సమస్య. సమాజంలో నూటికి 95 మందికి పైగా వున్న క్రామికులు తమవర్గ రాజకీయాలు అనుసరిస్తే సమాజంలో వర్గకలహాలు బయలుదేరి అల్లకల్లోలం జరుగుతుందనే వాదనను అంగీకరిస్తే సమాజంలో 95 మంది తమ రక్తమాంసాలు ధారపోసి, మిగిలిన 5 గురి సంపద కొండల్లా పెరిగులాగిన చూడాలనే వాదానికి త్రోవ తీస్తుంది. కాబట్టి సమాజంలో కార్మికవర్గ రాజకీయాలంటే, నూటికి 95 మంది రాజకీయాలని అర్థం. అట్టి రాజకీయాలు అవలంబిస్తేనే సమాజం అంతా సుఖ సంతోషాలతో జీవించే పరిస్థితి అందుకోగల్గుతుంది. అందువల్ల వ్రేడ్ యూనియన్లు అనే కార్మికవర్గ రాజకీయాలు అవలంబించనంత కాలం, నేడు మన ప్రభుత్వం, పాలకవర్గ పార్టీలుకూడా అవలంబిస్తున్నామని చెప్పే సోషలిస్టు సమాజనిర్మాణం అమలుజరగదు. కాగితాలమీదనే ఉండిపోతుంది. పెట్టుబడిదారీ వర్గం కాళ్ళతగిలి కార్మికులను దోచుకోగల్గుతుంది.

ఏవర్గంవారు సంఘాన్ని నడపుతున్నారనేదే ముఖ్యం

అందువల్ల ప్రధాన సమస్య ఏమంటే, కార్మిక సంఘాలను బయటివారు నడుపుతున్నారా లేక కార్మికులే నడుపుకుంటున్నారా అనేదికాదు. లోపలివారైనా, బయటివారైనా ఏ వర్గ ప్రయోజనాలు కాపాడేవారు నడుపుతున్నారనేది మాత్రమే అవగాణలో ప్రధాన సమస్యగా వుంటోంది. పెట్టుబడిదారీవర్గ ప్రయోజనాలు కాపాడేవారైతే, బయటివారైనా, యజమానులకు, నేటి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

అయితే యీ విషయం స్పష్టంగా చెప్పకుండా, బయటివారుండరాదనిమాత్రం చెబుతూ వుంటారు. చాటున, మాటునమాత్రం కమ్యూనిస్టులు నాయకులుగా వుండరాదంటూ ప్రచారం చేస్తారు.

దీనికి కారణం కార్మికవర్గ రాజకీయ పునాదిపై భారతదేశంలో మొదటినుండీ సుమారు గత 60 సంవత్సరాలుగా వ్రేడ్ యూనియన్లను నిర్మించండీ. నిర్మిస్తున్నదీ కమ్యూనిస్టులే.

కార్మికవర్గ రాజకీయాలచే ఆకర్షింపబడ్డ నడుపుకున్న యువకులు (కమ్యూనిస్టులు) భారతదేశంలో కార్మికులలో ప్రవేశించి, అనేక కష్టనష్టాలెదుర్కొని, ప్రాణాలను సహితం ఒడ్డి యీ కార్మికోద్యమాన్ని గత 50 సంవత్సరాలుగా నిర్మించుకుంటూ వచ్చారు. కాకపోతే, ఈ నాడున్న దశలో, ఈ విస్తృత ప్రాతిపదికపై సమాజంలో క్రమక్రమంగా వ్రేడ్ యూనియన్‌లోనికి ఆకర్షింపగల స్థితిలో వ్రేడ్ యూనియన్‌ల ఉద్యమం ఉండేది కాదు. నేటి వరకు చట్టబద్ధంగా సంపాదించిన కార్మికుల హక్కులు అనూహ్యంగావుండేవి. ఈ ఉద్యమ నిర్మాణంలో కార్మికులయొక్క హక్కుల సాధనలో కార్మికవర్గ రాజకీయాలు అనుసరించే మధ్యతరగతి విద్యావంతులయిన కార్మికేతరులు వేల సంఖ్యలో ఆహుతి అయినారనే సంగతి భారత వ్రేడ్ యూనియన్ ఉద్యమ చరిత్రను అధ్యయనం చేసిన వారికి బోధపడుతుంది. ఈ రోజుక్రొత్తగాకార్మికోద్యమంలో ప్రవేశించి. గతాన్ని పరిశీలించని వారికి పరిశీలించ నిరాకరించేవారికి, నేడున్న ఉద్యమం, దాని స్థాయి, నేడు ఆ కార్మికులు అనుభవిస్తున్న చట్టబద్ధ హక్కులు, వాటంతట అవి 'రెడీమేడ్' గా ఉన్నాయని అనుకుంటారు. యజమానులు, ప్రభుత్వం, వారి యేజంట్లు చెప్పే మోసపుమాటలకు చెవి ఒగ్గుతారు. కార్మికులను తప్పుదోవపట్టించడానికి కారణభూతు లవుతారు.

మార్టేరు

మార్టేరు ఎస్ బి టి వో. వంటశాల సర్వసభ్య సమావేశం జనవరి 20 వ తేదీన జరిగింది. శ్రీ కె. ఉమామహేశ్వరరావు అధ్యక్షులుగా, పి. లక్ష్మణమూర్తిరాజు కార్యదర్శిగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ

ఎ. పి. యు. టి. సి. కార్యదర్శి

మద్దికెరలో రేగటి పంటకు రెమిషన్

కర్నూలుజిల్లా కలెక్టర్‌కు రైతుల అర్జీ

మద్దికెర, జనవరి 26

గత అయిదారు సంవత్సరములనుండి సక్రమమైన పంటలు లేనందున కర్నూలుజిల్లా మద్దికెర గ్రామ రైతాంగం. అనేక కష్టనష్టములకు గురియగుతూ వచ్చింది. గత సంవత్సరం ప్రభుత్వమువారు యిక్కడ శిస్తురెమిషన్ యిచ్చినారు. కాని నిరుడు అధిక భూమి శిస్తును విధించిన పరిస్థితంగాను, వెనుకటికాయిలు నిర్బంధంగా వసూలు చేయుటవల్లను నిరుడు పండిన పంట ప్రభుత్వపు వస్తులకు, బకాయిలకు, జాతీయ రక్షణ నిధులకు మాత్రమే సరిపోయింది. పన్నుల వసూలునందు కూడా పేద, మధ్యతరగతి రైతాంగము విషయములో ప్రభుత్వోద్యోగులు, ఎక్కువ కాఠిన్యం చూపుతూ, వందలాది ఎకరములుగల భూస్వాముల విషయములో సౌమ్యంగా వుంటున్నారు.

ఈ ఏడు కూడా వెల్లజొన్న వర్షత్తి చెడిపోయినవి. ఈ విషయమును ప్రభుత్వము వారికి విన్నవిస్తూ గ్రామరైతులు, నుమారు మూడువందల సంతకములతో మంత్రులకు, జిల్లాకలెక్టరుకు మహజర్లు పెట్టారు. మద్దికెర వ్యవసాయ కార్మిక ఎంహార్యతులు శ్రీ తిమ్మారెడ్డి, గ్రామప్రముఖులు శ్రీ ఎ రామకృష్ణారెడ్డి గార్ల నాయకత్వమున రైతు ప్రతినిధులుకొంత మంది మొన్న స్వయముగ కర్నూలుకు వెళ్ళి జిల్లాకలెక్టరును కలుసుకొని పరిస్థితిని వివరించినారు.

అధిక భూమిశిస్తు రైతాంగమునకు మహాభారాకరంగా పరిణమించినందున, దయతో శిస్తును రద్దుచేయిందమని కోరారు.

తమకు శిస్తురెమిషన్ యిస్తిస్తూ, తక్కావీ అప్పులు వసూళ్ళను నిలుపుదల చేస్తూ, చిన్న, మధ్యరకం రైతులకు అదనపు ఋణ సౌకర్యములను కలుగజేయవలెనని వారు కోరారు. కలెక్టరు తగుదర్యాప్తు గైకొనుటకు వాగ్దానం చేశారు.

ఆయుర్వేద మండలి నూతన కార్యవర్గం

125 మందితో సమైక్యంగా విజయవాడలో ఎన్నిక

విజయవాడ, జనవరి 28

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రథమ వార్షిక మహాసభలు మొన్న యిక్కడ జరిగాయి కొత్త నిర్ణయం ప్రకారం జరిగిన ప్రథమ సమావేశమునకు శ్రీ మల్లెల శోభనాచల చక్రవర్తి అధ్యక్షత వహించారు. సభా ప్రారంభమున శ్రీ కవిరాజ్ మోహన్, శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ వి. టి. వి. రామానుజస్వామి, శ్రీ ప్రకాశచంద్ర శతపతి, శ్రీ స్వామి వ్రజ్ఞానానందజీ గార్లు మాట్లాడారు.

తరువాత శ్రీప్రకాశ చంద్ర శతపతి శ్రీ వి డి. వి రామానుజస్వామిగారిని అధ్యక్షులుగాను, శ్రీ కవిరాజ్ మోహన్, శ్రీ పల్లా వంతుల గవరయ్యవంతులుగార్లను ప్రధాన కార్యదర్శులుగాను ప్రతిపాదించగా సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. మహామండలి వైస్ ఆధ్యక్షులుగా శ్రీ కవిరాజ్ మోహన్ శ్రీ ప్రకాశచంద్రశతపతులుఆమోదింపబడినారు.

నియమావళిలోని మార్పులు, కూర్పులు పరిశీలించి క్రమబద్ధమైన నియమావళిని రూపొందించుటకు ఉప సంఘమును ఏర్పరచి మార్చి రెండవ వారములో జరుగనున్న కార్యవర్గ, స్థాయి సమితి సమావేశములలో పునః పరిశీలన చేసి ప్రకటించుటకు తీర్మానించారు.

భారత ప్రభుత్వము శుద్ధాయుర్వేద విద్యా ప్రణాళికను ప్రకటించి ఒక బోర్డును నియమించినందుకు అందులో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా శ్రీ శిష్టా సుబ్రహ్మణ్య శాస్త్రి గారిని నియమించినందుకు సంతసము తెలుపుచూ తీర్మానించారు.

మహామండలిలో ఆరు సంవత్సరములుగా ఏర్పడిన విభేదాలు సమసిపోయి, సమైక్యముగా ముఖ్యులెల్లరు కలసి పనిచేయుటకు కృతనిశ్చయులైనందుకు మహాసభవారు తమ సంతోషమును వెల్లడించి ఆంధ్రప్రదేశ్‌లో గల ఆయుర్వేద వైద్యులెల్లరూ యీ సమైక్యతకు దోహదమిచ్చి, మహామండలిని పటిష్టమైన సంస్థగా రూపొందించగోరుచూ తీర్మానించారు.

రిపబ్లిక్ దినోత్సవాలు

విజయవాడ, జనవరి 26

విజయవాడ వివేకవర్ధని కళాశాల విద్యార్థులచే రిపబ్లిక్ దినోత్సవం వైభవముగా జరుపబడింది. ఉదయం శ్రీ పి. శ్రీ రామమూర్తి (ఎం. ఎల్. సి.) గారిచే జాతీయజండా ప్రతిష్ఠావన జరిగింది. శ్రీ బసవరాజు సుబ్బారావుగారి అధ్యక్షతన సభ జరిగినది.

ఆ సాయంత్రం విద్యార్థులచే "వెంకన్న కావురం", "పృథ్వీరాజు", శ్రీ నారాయణ బృందముచే "అల్లూరి సీతారామరాజు" నాటకం ప్రదర్శింపజేయబడినవి. ప్రిన్సిపాల్ శ్రీ వేమూరివల్లి వామనరావుగారు బహుమతులు బిచ్చారు.

* * *

విజయవాడ శ్రీ విద్యానికేతన్‌లో నికేతన్ అధ్యక్షులు శ్రీ నరసింహదాసు అధ్యక్షతన రిపబ్లిక్ దినోత్సవం, కళాశాల వార్షికోత్సవం జరిగాయి.

* * *

రిపబ్లిక్ దినోత్సవసందర్భంగా విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాలలో ఉదయం విద్యార్థి చిత్రకారులు శ్రీ సి. యస్. పట్నాయక్ చిత్రకళా ప్రదర్శనం జరిగింది. సుమారు ఎనభై చిత్రాలు వివిధరకాలైన రచనా ప్రక్రియలను సంబంధించినవి ప్రదర్శింపజేయబడ్డాయి. ఈ ప్రదర్శనానికి కళాశాలప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ గార్డెన్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన సమావేశానికి రెవరెండ్ ఫాదర్ భాజా అధ్యక్షత వహించారు.

* * *

విజయవాడ పెలికాన్స్ రిక్రియేషన్ క్లబ్బు వారు 14 వ భారత రిపబ్లిక్ దినోత్సవాన్ని పెలికాన్ ఎత్తేజి ఆవరణలో జరిపారు శ్రీ జి. శ్రీహరిరావు త్రివర్ణ పతాక నెగురవేశారు.

రోటరీక్లబ్ అధ్వర్యాన వక్తృత్వ పోటీలు

విజయవాడ, జనవరి 27

స్థానిక రోటరీక్లబ్ అధ్వర్యాన నేటి సాయంత్రం విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచనా పోటీలు జరిగాయి. సమావేశానికి క్లబ్ అధ్యక్షులు శ్రీ పి. జి. షాన్‌బాగ్ అధ్యక్షత వహించారు.

వక్తృత్వ, వ్యాస రచనా పోటీలలో గెలుపొందినవారికి లయోలా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గార్డన్ బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ ఎం. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

ఆయుర్వేద వైద్య సంఘ సమావేశం

విజయవాడ, జనవరి 26

అసోసియేటెడ్ ఆయుర్వేదిక్ ఫార్మసీస్ సర్వసభ్య సమావేశం నిన్న జరిగింది.

డ్రగ్సు అండ్ కాస్మెటిక్స్ అడ్డయొక్క జాయింటు సెలక్టుకమిటీ నివేదికను సభ హర్షించింది.

శ్రీ డా. కె. వి. ఎస్. అవధానులు అధ్యక్షులుగా, శ్రీ దూ గంట రాధాకృష్ణమూర్తి కార్యదర్శిగా నూతన సంవత్సర కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

పాయంత్రం ప్రథమ వార్షిక మహాసభ ఆంధ్ర ఆయుర్వేదబోర్డు అధ్యక్షులు శ్రీ వై. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఇండియన్ మెడిసిన్ ప్రత్యేకాధికారి శ్రీ జి హనుమంతరెడ్డి మహాసభను ప్రారంభించారు.

ఫోర్సు రిక్రియేషన్ క్లబ్

విజయవాడ ఫోర్సు రిక్రియేషన్ క్లబ్బు వార్షిక సర్వసభ్య సమావేశం జనవరి 26 న జరిగింది.

ట్రంప్స్ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ జి శ్రీహరిరావు అధ్యక్షులుగా, శ్రీ కె దాలాజీరావు కార్యదర్శిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

నాటకకర్తకం, నటీనటులకు సన్మానం

విజయవాడ, జనవరి 28

శ

"రెండు చైనాల" సిద్ధాంతం న్యాయశాస్త్ర విరుద్ధం

ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

పారిస్, జనవరి 29

అంతర్జాతీయ న్యాయసూత్రం నిబంధనల ప్రకారం రెండు చైనాల సిద్ధాంతానికి అర్థంలేదనీ, విచేతరాజధానిలో ఒకే ఒక చేతానికి సంబంధించిన రెండు ప్రభుత్వాలు సమానస్థాయి గల ప్రతినిధులను ఏర్పాటు చేసిన ఉదంతం ఎక్కడా లేదనీ ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి నేడిచ్చట తెలియజేశారు.

ప్రజా చైనా విదేశాంగ ప్రతినిధి యీ విషయంపై చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆ ప్రతినిధి యీ విషయం చెప్పారు.

చైనాకు ప్రాతినిధ్యం వహించే రెండు దౌత్య ప్రతినిధి బృందాలు పారిస్‌లో లేవని కూడా ఆయన చెప్పారు.

భవిష్యత్తును గురించి చెబుతూ, ఏ విధమైన కూర్పులు జరుగుతాయో త్వరలోనే చూడవలసివస్తుందని ఆ ప్రతినిధి తెలియజేశారు.

పెకింగ్ ప్రభుత్వాన్ని చైనా ప్రభుత్వ హోదాలోనే ఫ్రాన్సు గుర్తించి, దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించిందని కూడా ఆయన వివరించారు.

ఆయితే బదులుగా చైనా సత్యత్వం విషయంలో ఫ్రెంచి ప్రభుత్వం ఎటువంటి ఒత్తిడం చేసుకోలేదన్నారు.

ప్రజాచైనాను గుర్తించిన దేశాలన్నీ బదులుగా చైనాకు సత్యత్వం ఇవ్వాలని పట్టుచేసిన విషయం యదార్థమనికూడా ఆయన చెప్పారు.

మృతవీరుల సంస్మరణ

ఢిల్లీ, జనవరి 30

అంతకుముందు ఉదయం 7 నుంచి 9 గంటలవరకు రాజఘాట్‌లో ప్రార్థనలు జరిగింది. రాష్ట్రపతి రాధాకృష్ణ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్, శ్రీమతి ఇందిరాగాంధి రక్షణ కాంగ్రెస్, పశ్చాత్తాపయాత్రలు ప్రార్థనలో పాల్గొన్నారు.

బొంబాయిలో

బొంబాయిలో ప్రభుత్వ కార్యాలయాల్లోను, పాఠశాలలు, తదితర సంస్థలలోను ఈ ఉదయం 11 గంటలముందు రెండు నిమిషాల పాటు విశ్రాంతి పాటించారు. విమానాలు, నౌకలు, రోడ్లపై వాహనాలు అన్నీకూడా రెండు నిమిషాలు ఆగిపోయాయి.

కలకత్తాలో

కలకత్తా నగరం అంతటా నేడు మృతవీరుల సంస్మరణ జరిగింది.

ఉదయం సరిగా గం. 11 లయ్యేసరికి దేశ స్వాతంత్ర్యానికై అసువులు వీడిన అమర వీరుల సంస్మరణార్థం రెండు నిమిషాలపాటు రోడ్లపై ట్రాఫిక్ బంద యింది. ఈస్టర్న్ కార్డెన్స్‌లో ఇంగ్లాండు, భారత క్రికెట్ జట్లమధ్య జరుగుతున్న మూడవ టెస్టు పోటీకూడా రెండు నిమిషాలపాటు ఆగిపోయింది.

పాండిచ్చేరిలో

పుర వీధుల సంస్మరణం సందర్భంలో నేడు దాస్కోడిగామాలో "అవ్యక్త మృత వీరులు" జ్ఞాపకార్థం గోవా ముఖ్యమంత్రి శ్రీ ఇందోర్కర్ ఒక స్మారకచిహ్నం ప్రతిష్ఠాపించారు.

మద్రాస్‌లో

జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో అసువులు బాసిన వీరభక్తులకు తమిళనాడు ప్రజలు నేడు తమ కృతజ్ఞతలు పుదేశారు.

మద్రాస్‌రాష్ట్రంలో అన్నిప్రభుత్వ కార్యాలయాల్లోనూ, తదితరసంస్థలలోను ఈ ఉదయం గంటలసుండి రెండునిమిషాలపాటుపనిఆపి వేసి నిశ్శబ్దతపాటించారు. పబ్లిక్ పార్కులలోను, ప్యాక్టరీలలోను పని నిలిచిపోయిందంది. వీధులలో ట్రాఫిక్ అంతా బందయ్యింది.

రాష్ట్ర మంత్రిమండల సభ్యులూ, సచివాలయపు సిబ్బంది నేడు సెంట్ జార్జికోటలో సచివాలయం భవనానికి వెనుక ఉన్న పెరేడ్ గ్రౌండ్‌లో సమావేశమై మహాత్మా గాంధీకి, తదితర మృత వీరులకు తమ కృతజ్ఞతలు అర్పించారు.

పాట్నాలో

పాట్నాలో గాంధీ మెమోరియల్ హాలులో ఈ ఉదయం 11 గంటలకు 3 నిముషాలపాటు మృతవీరుల సంస్మరణ జరిగింది.

బీహారు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ గాంధీ వేదికపై పుష్పగుచ్ఛం ఉంచారు.

ప్రభుత్వ కార్యాలయాలు, తదితర పబ్లిక్ సంస్థలలోకూడా రెండు నిమిషాలు నిశ్శబ్దత పాటించారు.

విశాలాంధ్ర కార్యాలయంలో

విజయవాడ, జనవరి 30

నేడు మృతవీరుల సంస్మరణ సందర్భంలో విశాలాంధ్ర పత్రికా కార్యాలయంలోని సంపాదకవర్గం, మేనేజర్లు, ప్రెస్‌లోని వివిధ భాగాలలోని కార్మికులు 11 గంటలకు రెండు నిముషాలపాటు తమ పనులు నిలిపివేసి మౌనంగా నిలబడి శ్రద్ధాంజలి సమర్పించారు.

న్యాయసూత్రాలను ఉల్లంఘించలేదని చాకో బుకాయింపు

తిరువనంతపురం, జనవరి 29

త్రిచూర్ సమీపంలో తనకాపు ఒక బండిని, కిల్లవానిని గుద్దిన సందర్భంలో కాపు న్యాయ సూత్రాలను ఉల్లంఘించలేదని కేరళ హోం మంత్రి చాకో నేడు శాసనసభలో బుకాయించాడు.

గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంలో కమ్యూనిస్టుసభ్యుల తరపున చేసిన ఆరోపణలకు సమాధానం చెబుతూ "ఆధారాలు లేని మన తప్పులు ఆరోపణల పలితంగా తాను పదవినుండి పోతానని కమ్యూనిస్టులు భావిస్తే అది పొరబాటు కాగలదని" అన్నాడు.

ఆయ నింకా ఇలా అన్నారు: "రాజీనామా చేయడానికి నేను సిద్ధంగాలేను. చేయను."

"మోటారుకారు ప్రమాదం జరిగిన తేదీ, వ్యక్తిత్వానికి దానికి సంబంధంలేదు."

చాకో మాట్లాడుతుండగా కమ్యూనిస్టు సభ్యులు ప్రశ్నలు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ద్వారా అడ్డు సవాళ్ళు అనేకపార్లు వేశారు.

కాపు ప్రమాదం విషయంలో బహిరంగ విచారణ అక్కరలేదని చాకో అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నేను రాజీనామా చేయాలని కమ్యూనిస్టులు కోరడానికిది ప్రథమం కాదు. ఇది పరకు అనేకపార్లు డిమాండ్ చేశారు."

"నా కాపులో ఉన్నామె కాంగ్రెస్ కార్యకర్త కాదని ఆరోపించటం ద్వారా కమ్యూనిస్టులు నన్ను అవాసు పాలుచేయాలని ప్రయత్నిస్తున్నారు."

"కాపును నడిపింది నేనుకాదని ఎప్పుడూ నేను చెప్పలేదు. కాపునడిపింది నేనేనని పోలీసు అధికారికి కూడా చెప్పాను.

నా లైసెన్సు కాల పరిమితి డిసెంబరు 7 వ తేదీ వరకూ ఉంది. కాపు ప్రమాదం 8 న జరిగింది. లైసెన్సు పరిమితి దాటి నెల రోజుల పునరుద్ధరించుకొనడానికి మోటారు బండి చట్టం అనుమతించుతుంది.

రహదారి నిబంధనలు నేను ఉల్లంఘించాడటం సరికాదు.

ప్రమాదం జరిగిన వెంటనే నేను కాపు వనిపాట నిలిపేసి. అందుకు వివరిస్తున్నాను.

బండియజమాని నా కాపు తగిలిందేమో ఎవరికీ యినా గాయాలు తగిలాయేమో అప్పుడు నాకు తెలియలేదు.

కాపు డ్రైవర్‌పై కేరళ రిజిస్టర్ అయిందని కలెక్టరు పత్రికల వారికి చెప్పినపాట ఇదే. యస్. ఐ. ఆర్. రిపోర్టుని ఆధారం చేసుకొని అయన అలా చెప్పివుంటాడు.

నేను అసిస్టెంటిప్పుడ్డానని ఒక అధికారి మరో పురుషుడు కలుసుకుంటే అదితేసినిశిదన్యాయ పొల్పాడటాని కేసనిలర్థమూ

"నాకు 27 ఏండ్ల రాజకీయ జీవితం వుంది. ఇంతవరకు ఇటువంటి ఆరోపణ నాపై జరగలేదు. ఇప్పుడిలా ఇటువంటివాటిని నేను లెక్కచేయను."

చాకో మాట్లాడటానికి చేపటంతో "ఒక కేసులో నిందితుడు ప్రభుత్వం తరఫున మాట్లాడటానికి హక్కులేదని కమ్యూనిస్టులు అన్నారు. ఆఅభ్యంతరాన్ని స్పీకర్ త్రోసిపేశారు.

చలి దెబ్బకు 13 గ్రుడ్లు మృతి

బీహార్‌లో దుర్ఘటన

మోకామా (బీహార్), జనవరి 29

మోకామా-ఖురాని పారిశ్రామిక ప్రాంతంలో చలిదెబ్బకు గురయి గతవారంలో 13 గ్రుడ్లు నిల్లలు తమిపోయారని గ్రామీణ ప్రాంతంనుండి పత్రికల వార్తలవల్ల తెలుస్తున్నది.

గత రెండు రోజులుగా ఇక్కడ తరి మరీ తీవ్రంగాఉంది.

కతిహార్‌లో చాపులు

పూర్ణియాజిల్లాలో గత రెండు రోజులుగా నీవిన చలిగాలులవల్ల 4 గురు చనిపోయారనివార్త. చలికి అగలేక ఒక ఇటుక అవం ప్రక్కన పడుతున్న అప్పుడు కూలీలు తెల్లవారేసరికి నిర్జీవ కోల్పోయారు.

అదు ఫుండి వచ్చిన బొగ్గుపులను బాయుపు పల్లి ఈ ప్రమాదం జరిగింది. వారిని హాస్పిటల్ చేర్చారు. ఒకరు చనిపోయారు. మిగతావారి స్థితి ఆందోళనకరంగా వుంది. ఉష్ణోగ్రత సెంటిగ్రేడుకు పడిపోయింది.

కతిహార్ రైల్వే స్టేషన్లో 3 గ్రుడ్లు చనిపోయారు.

గ్రంథాలయ తెలుగు పుస్తకాల సెలెక్షన్ కమిటీ సమావేశం

ఈ నెల 30వ తేదీన

హైదరాబాద్, జనవరి 28

గ్రంథాలయాలకు సంబంధించిన తెలుగు పుస్తకాల సెలెక్షన్ కమిటీ కన్వీనర్ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడొక ప్రకటనచేస్తూ అడిగినవిధంగా పుస్తకాల జాబితాను పంపించవలసిందిగా ఆయన కోరారు. (వి. వి.)

కల్వకుర్తి ఉప ఎన్నిక ప్రచారం

శ్రీ రాజశేఖరరెడ్డిచే ఫిబ్రవరి 4న ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 29

మహబూబ్‌నగర జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం ఉపఎన్నిక సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచారానికి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు ఫిబ్రవరి నాలుగో తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారు ఈ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తారు.

కంకిపాడు నియోజకవర్గంలో

కృష్ణాజిల్లా కంకిపాడు నియోజకవర్గంలో ఫిబ్రవరి ఆరు, ఏడు తేదీల్లో జరిగే బహిరంగ సభల్లో శ్రీ రాజశేఖరరెడ్డిగారు ప్రసంగిస్తారు.

శ్రీ రాజశేఖర్ ఇతర కార్యక్రమం

ఫిబ్రవరి తొమ్మిదో తేదీన శ్రీ రాజశేఖర రెడ్డి తణుకులో బహిరంగసభలో ప్రసంగిస్తారు.

గుంటూరుజిల్లాలోని చెదవల్లపాడి కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశంలో శ్రీ రాజశేఖర్ ప్రసంగిస్తారు. (వి. వి.)

మరికొన్ని కళాశాలలో సమ్మె

విజయవాడ, జనవరి 29

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆనుబంధ కళాశాలల విద్యార్థి యూనియన్ల పిలుపునందుకొని నేడు కార్యాదరణ నిలుపుదలచేసుకొని ఈమధ్యనే బందయి, సర్దుపుతం కళాశాలలోకూడా సమ్మె జరిగింది.

ఈసమరంలో సమ్మె పూర్తిగా జయప్రదమయ్యింది.

వర్సాపురంకళాశాలలోమొత్తం 620 మంది విద్యార్థులలో ఉదయం 60 మంది. సాయంత్రం 30 మంది క్లాసులకు హాజరయినట్లు తెలుస్తున్నది.

బందరు హిందూ కాలేజి, నేషనల్ కాలేజీలలో సమ్మె పూర్తిగా జయప్రదమయ్యింది.

సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి మేనేజ్‌మెంటు పోలీసు సహాయాన్ని తీసుకున్నా సమ్మె ప్రశాంతంగా జరిగింది.

కార్యాచరణ కమిటీ అభినందనలు

కార్యాదరణకమిటీ నిలుపుసందుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపక అనుబంధ కళాశాలల విద్యార్థులు నిరసన సమ్మెను జయప్రదంచేసినందుకు కార్యాదరణకమిటీ ప్రతినిధి తన అభినందనలను వ్యక్తంచేస్తూ నేడొక ప్రకటన చేశారు.

విద్యార్థుల నెరుకొంటున్న సమస్యల శీఘ్రపరిష్కారానికి విద్యాధికారుల దృష్టికి, ప్రజల దృష్టికి తెచ్చేందుకు ఈసమ్మె ఉద్దేశించబడిందని ఆయన వివరించాడు.

విద్యార్థుల సమస్యలపట్ల వైస్ - ఛాన్సలర్ ఉపేక్షవూరిన, అహంకార వైఖరిని ఆయన ఖండించాడు.

ఇప్పటికయినా ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులు సమస్యల శీఘ్రపరిష్కారంపట్ల శ్రద్ధ చూపవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. సమూలుగా విద్యార్థులందరూ ఇక క్లాసులకు హాజరు కమ్మనికోరారు.

శ్రీ ప్రమోద్‌దాస్ గుప్త విడుదల

మరో ఏడుగురు బెంగాల్ కమ్యూనిస్టు నాయకులతో సహా

కలకత్తా, జనవరి 29

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్త, పార్లమెంటు సభ్యుడు శ్రీ బిరేన్‌ఘోష్ మరో ఆరుగురు కమ్యూనిస్టు డిటెన్యూలు మొన్న విడుదల చేయబడ్డారు.

వీరంతా భారత రక్షణ చట్టంక్రింద డిటెయిన్ చేయబడ్డారు.

విడుదల చేయబడిన తతిమ్మా ఆరుగురు డిటెన్యూల పేర్లివి:

శ్రీ కమల్ సర్కార్, శ్రీ బుదిరామ్ భట్టాచార్య, శ్రీ కిషోరీ మోహన్‌భద్రా, శ్రీ నరేంద్ర నారాయణరాంచౌదరి, శ్రీ హర్కా బహదూర్ రాయ్, శ్రీ శాంతిభట్టాచార్య.

వీరి విడుదలతో ఇంకా రక్షణచట్టంక్రింద డిటెన్యూలుగా వున్నవారు ఇద్దరే వున్నారు.

ఫిబ్రవరి 6 నుండి కర్నూల్ జిల్లాలో ప్రయివేటు బస్సులు

హైదరాబాద్, జనవరి 29

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా కర్నూలు జిల్లాలో ఇంతవరకు జాతీయం చేయబడిన 64 రూట్లలో నడుపబడుతున్న 147 బస్సులను ఫిబ్రవరి 6 వ తేదీనుండి నిలుపుదల చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారు నేడు ప్రకటించారు.

పాతబడిన బాంబర్ విమానాల విధ్వంసం

సోవియట్ సూచనకు అమెరికా అమోదం

వాషింగ్టన్, జనవరి 28

అమెరికా, సోవియట్ దేశాలు పాతబడిన బాంబర్ విమానాలను నాశనం చేయాలని తమిదా నిరాయుధీకరణ చర్చలలో సోవియట్ చేసిన సూచనలకు అమెరికా ప్రభుత్వం నేడు అధికారికంగా అమోదాన్ని తెలియజేసింది.

ఆసక్తిజనకమని బ్రిటిష్ ప్రతినిధి

జెనీవా, జనవరి 28

"బాంబర్ విమానాలను తగల పెట్టడం సుందితనేలుపుతుంది"ని జెనీవా నిరాయుధీకరణ సమావేశంలోని బ్రిటిష్ ప్రతినిధి పీటర్‌థామస్ సోవియట్ పథకం గురించి ప్రస్తావిస్తూ అన్నారు. ఈ పథకం చాలా ఆసక్తి జనకమనీ, జాగ్రత్తగా పరిశీలించవలసినదనీ ఆయన పత్రికలవారితో అన్నారు.

ఈ నెల 19 వ తేదీన సహకార విస్తరణ శాఖాధికారి శ్రీ వి. మాణిక్యరావు పర్యవేక్షణలో స్థానిక సహకార- చేనేత సంఘం ప్రత్యేక సమావేశంజరిగింది. శ్రీ బోరగంగయ్య అధ్యక్షులుగా. శ్రీ నీలకంటి అంజయ్య కార్యదర్శిగాగూడ గూడూరు సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఐ. యల్. ఓ. నుండి ద. ఆఫ్రికా తాత్కాలిక తొలగింపునకు ఉపసంఘం సిఫార్సు

జెనీవా, జనవరి 29

దక్షిణాఫ్రికా ప్రభుత్వం గనుక తన 'మానవ్యల్' విధానాలను కొనసాగించినట్లయితే అంతర్జాతీయ కార్మికసంస్థ (ఐ. యల్. ఓ.) నుండి దానిని తాత్కాలికంగా తొలగించాలని, దక్షిణాఫ్రికా విషయమై ఆ సంస్థ నియమించిన ప్రత్యేక ఉపసంఘం సిఫార్సు చేసింది నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

దక్షిణాఫ్రికాను తాత్కాలికంగా తొలగించాలేగాని, ఐ రా నా దానిని బహిష్కరించే వరకు ఐ. యల్. ఓ. దానిని బహిష్కరించ మనాదని ఈ ఉపసంఘం సూచించింది.

జాత్యహంకార విధానాలను దాహటంగానూ సవిగట్టుకుని అనుసరించే సభ్యదేశాలను ఐ. యల్. ఓ. సమావేశాలనుండి తాత్కాలికంగా బహిష్కరించడానికి అవకాశం కలిగిస్తూ నిబంధనావళికి కొన్ని సవరణలను కూడా ఈ ఉపసంఘం ప్రతిపాదించింది.

బానిస తాత్కాలికంగా తొలగించిన, లేదా పూర్తిగా బహిష్కరించిన దేశాలను ఐ.యల్. ఓ. నుండి తాత్కాలికంగా తొలగించడానికి లేదా, పూర్తిగా బహిష్కరించడానికి మరొక అవకాశం కలిగిస్తూ ఉపసంఘం మరొక సవరణనుకూడా ప్రతిపాదించింది.

ఉపసంఘ సమావేశం ఇటీవల జరిగింది. ఐ. యల్. ఓ. కు సంబంధించిన సమావేశాలనుండి దక్షిణాఫ్రికాను ఇదివరకే బహిష్కరించారు.

కమిటీ సమావేశం ఈ నెల 30 వ తేదీన హైదరాబాద్‌లోని కేంద్ర లైబ్రరీలో జరుగుతుందని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రచురణ కర్తలంతా తమ పుస్తకాల జాబితాను పంపించవలసిందిగా ఆయన కోరారు. (వి. వి.)

ఫ్రాన్స్, రష్యాలమధ్య దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందం

మాస్కో, జనవరి 29

సోవియట్ యూనియన్, ఫ్రాన్సులమధ్య 1965 - 69 సంవత్సరాలకు దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందాన్ని ఒకదానిని త్వరలో సంప్రదింపులు ప్రారంభించడానికి ఉభయదేశాలు అంగీకరించినట్లు నేడిక్కడొక ప్రకటన వెలువడింది.

ఫ్రాన్సు ఆర్థికమంత్రి సోవియట్ పర్యటన సందర్భంలో విడుదలయిన ఈ ప్రకటనలో ఉభయ దేశాలమధ్య యంత్రాలు, తదితర సామగ్రి హామీపై ఇరువైపుల ఇరువైపులా ఆంగీకరించడాయని ఉంది.

ఫ్రాన్స్ ఆర్థికమంత్రి నేడు విమానంలో మాస్కోకు బయలుదేరారు. ఆయన సోవియట్ యూనియన్ విదేశవాణిజ్యశాఖ మంత్రితోనూ, ఆర్థికమంత్రితోనూ సంప్రదింపులు జరుపుతారు.

ఈ ఒప్పందం ఉభయదేశాలకు ఉపయోగకారి అని ఆ ప్రకటనలో ఉంది.

స్వతంత్ర పార్టీ జాతీయ సదస్సు

బెంగుళూరు, జనవరి 29

స్వతంత్రపార్టీ 3 వ జాతీయ సదస్సు ఫిబ్రవరి 1, 2 తేదీలలో ఎటువంటి ఆడంబరాలు లేకుండా జరుగబోయేదని ప్రధాన కార్యదర్శి యమ్. ఆర్. పసానీ ప్రకటించారు.

సదస్సు ఎజెండాను పార్టీ కార్యవర్గం, కౌన్సిల్ రూపొందించుతాయని అన్నారు.

సుమారు 800 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరు కావచ్చని ఆయన చెప్పారు.

బిన్నతరహా పోడుపు పద్ధతి ద్వారా రు. 71.16 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 29

1963 డిసెంబరు వెలతో అంతమయిన ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి 9 మాసాలలో బిన్నతరహా పోడుపు పద్ధతి ద్వారా 71.16 కోట్ల రూపాయలు వసూలయింది.

గత సంవత్సరం ఇదే కాలంలో 30.17 కోట్లు వసూలయింది.

1960-61 ఆర్థిక సంవత్సరంలో వసూలయిన మొత్తంకంటే ఇది 11.14 కోట్లు హెచ్చు.

14.47 కోట్లు మహారాష్ట్రలో వసూలయింది, పశ్చిమ బెంగాల్ 14.26 కోట్లు వసూలయింది. అంటే ప్రథమస్థానం మహారాష్ట్రదు, ద్వితీయస్థానం పశ్చిమబెంగాల్‌ది అయింది.

బిహార్‌లో 6.39, కోట్లు ఉత్తరప్రదేశ్ 6.30 కోట్లు వసూలయింది.

జాతీయ రక్షణ సర్టిఫికెట్లను అమ్మటం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటికి 42-39 కోట్లు సేకరించటం, జరిగింది. 1962-63 లో 30-17 కోట్లు సేకరించ జరిగింది.

అఖిలపక్ష కమిటీ నాయకుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 29

అఖిలపక్ష కార్యాచరణ కమిటీ నాయకులయిన శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య, మై. వి. కృష్ణారావుగార్లు ఆ యా జిల్లాల్లో ఈ బిగువ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ఫిబ్రవరి 2— నూజివీడులో రైతుసదస్సు. 3— పశ్చిమగోదావరిజిల్లాలోని ఎర్రగూడెంలో రైతు సదస్సు. 4 — గుంటూరులో బహిరంగసభ. 5—తెనాలిలో గుంటూరు జిల్లా అఖిలపక్ష సదస్సు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పైడి. కృష్ణారావుగార్లు నెల్లూరులో జిల్లా అఖిలపక్ష సదస్సులో పాల్గొంటారు. (వి. వి.)

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి అత్యవసర సమావేశం

ఫిబ్రవరి 1 నుండి

హైదరాబాద్, జనవరి 29

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి, కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 1 వ తేదీ నుండి నెల్లూరు పార్టీ కార్యాలయంలో జరుగుతాయని కార్యదర్శి శ్రీ ఎం. శంకరయ్యగారు తెలియజేస్తున్నారు.

సంజీవరెడ్డి ప్రకటనపై శ్రీ బ్రహ్మయ్య వ్యాఖ్య

హైదరాబాద్, జనవరి 29

కర్నూలు జిల్లాలో విద్యుదుత్పాదన జాతీయం చేయటంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా మఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రాజీనామా చేయటానికి తీసుకొన్న నిర్ణయంపై ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య వ్యాఖ్యానిస్తూ శ్రీ సంజీవరెడ్డి రాజీనామా చేయవలసిన అవసరంలేదని తాను భావిస్తున్నప్పటికీ శ్రీసంజీవరెడ్డినిర్ణయంప్రజాస్వామ్య సూత్రాలకనుగుణంగా ఉందని అన్నారు. శ్రీ సంజీవరెడ్డి తన నిర్ణయాన్ని ప్రకటించాడు కనుక ఇక అయన పదవి నిలుపుచేయవలసిందే లేనిదీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నిర్ణయించాలని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

ఢిల్లీలో సుప్రీంకోర్టు నిర్ణయానికి ఎంతో ఉన్నత గౌరవం దీనివల్ల స్పష్టపడుతుందని కూడా ఆయన అన్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సంజీవరెడ్డి రాజీనామా నిర్ణయం కారణంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ వ్యాఖ్యానిస్తూ, "ఇంత మాత్రానికి రాజీనామా చేయవలసిన అవసరం లేదు." అన్నారు. "అలాగా అని అయనకు మంచిదికాదు." అని అన్నారు.

సన్నాహాలు

(1 వ పేజీ తరువాయి)

శీర్షాసనమను అందింది. ప్రజల కోరికలను వివరించారు. ఆర్. టి. ఓ. ప్రజలముందు కొచ్చి మీ కోరికలు ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. జయజయ ధ్వనులతో ఉత్సాహపు ముగిసింది.

చింతలపాలెంలో అదనపు శిస్తు వ్యతిరేకసభ

కనిగిరి, జనవరి 30

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా చింతలపాలెం గ్రామంలో శ్రీ జి. వి. రెడ్డి అధ్యక్షతన జనవరి 22 న బహిరంగ సభ జరిగింది. దాదాపు రెండు వేలమంది సభకు వచ్చారు. సభలో కానసనత్కులు శ్రీ గురుస్వామిరెడ్డిగారు మాట్లాడుతూ, స్వరాజ్యం వచ్చింది లగాయతు కాంగ్రెస్‌హయాంలో రైతులమీద కూలీలమీద, మధ్య తరగతి ప్రజలమీద ఏదో ప్రత్యక్ష, పరోక్షపు పన్నులు ఎలా విపరీతంగా పెరిగి పోయిందీ తెలిపారు.

తరువాత ఉత్తర నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వాగంరెడ్డి నరసింహారెడ్డిగారు మాట్లాడుతూ, దేశంలోని బంజరు భూమిని పేదలకు పంచాలనీ అప్పుడే ఆహారసమస్య కొరత తీరటకు అవకాశం కలదనీ అన్నారు.

అలీసాబ్రీతో శ్రీ దినేష్‌సింగ్ భేటీ

తటస్థ రాజ్యాల సభ గురించి

కైరో, జనవరి 28

భారత విదేశాంగశాఖ ఉపమంత్రి ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రితో 90 నిముషాలపాటు సమావేశమై తటస్థరాజ్యాలసభ జరిపే విషయమై సంప్రదింపులు జరిపారు. ప్రధాని నెహ్రూ ఈ పదవియందు నాజర్‌కు ఒక పంచే కాన్ని శ్రీ దినేష్‌సింగ్ ద్వారా పంపారు.

తటస్థ రాజ్యాల సభ సన్నాహాల గురించి, తేదీ నిర్ణయం గురించి శ్రీ నెహ్రూ ఈ రోజే వ్రాసినట్లు తెలుస్తూంది

ఈ సభను కైరోలో జరపడానికి ఐక్య అరబ్‌రిపబ్లిక్ ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తూంది.

మొదటిసారిగా జరిగిన తటస్థరాజ్యాల సభకు ఏయే దేశాల ప్రతినిధులు హాజరయ్యారో ఆ దేశాల విదేశాంగమంత్రుల సభను ముందు ఏర్పాటుచేస్తారని, ఈ సమావేశంలోనే తటస్థ రాజ్యాల సభ ఎజెండా, అభ్యర్థనల విషయం నిర్ణయిస్తారనీ తటస్థవర్గాలవారు తెలియజేస్తున్నారు.

మొదటి సభకు హాజరైన రాజ్యాలన్నీ రెండో సభకుకూడా హాజరవడానికి సంసిద్ధత వెలిబుచ్చాయని అల్‌అహరామ్ పత్రిక తెలియజేసింది.

వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

హెచ్చరించే ఉద్దేశ్యంతో కూడా నేనీ చర్యను తీసుకొన్నాను.

డిసెంబరు 8 వ తేదీన త్రిచూర్ సమీపంలో జరిగిన మోటారుసంఘటనలో శ్రీ చాకో పట్టవిడుదలగా వ్యవహరించినారనీ, అందువలన అయన రాజీనామా ఇవ్వాలని కమ్యూనిస్టులు సమ్మెకు డిమాండ్ చేసింది. కాని ముఖ్యమంత్రి ఈ పేర ఉదయం చేసిన తన ప్రసంగంలో శ్రీ చాకోను సమర్థించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడైన శ్రీ కె. పి. మాదవనాయర్ కూడా ఈ సమస్యపై మౌనంగా వుండున్నారు. అని వివరించారు.

గోపాలన్ వాకౌట్, అయన ప్రారంభించిన నిరాహారదీక్షపై మీ అభిప్రాయమేమిటని ఆ తరువాత పత్రికా విలేకరులు శ్రీ కంకరన్‌ను ప్రశ్నించగా అలాంటి చర్యనుఎవ్వరూ సమర్థించవలసిన అవసరంలేదని అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యుడూ అయిన శ్రీ టి. ఓ. బావా మాట్లాడుతూ శ్రీ గోపాలన్‌చర్య తురదృష్టకరమైనదనీ, తప్పు అని వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షాల సభ్యులంతా సభకుమంత్రి గైరు హాజరుకావడంలో సభవాయిదా మలుపుగా మూడు అధికార బిల్లులను ఆమోదించారు. మరో నాలుగు బిల్లులను సెలక్టు కమిటీకి పంపించారు.

వరదానంతరం పత్రికా విలేకరులు స్పీకర్‌ను కలుసుకొని నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ గోపాలన్‌ను హాలుకుండి బలవంతంగా బయటకు నెట్టి వేస్తారా అని ప్రశ్నించగా స్పీకర్ ఇలా అన్నారు:

"శాసనసభ ఆవరణలో హల్చాలే హక్కు సభ్యునికి లేదా?" అని ప్రశ్నించారు.

తిరుగుబాటు

(1 వ పేజీ తరువాయి)

ఉండి తిరుగుబాటును అణచివేశారు. ఇక సైనిక నాయకుడు జనరల్ ట్రాన్‌థిగిన్ కెఇమ్ ఖాన్‌తో చేతులు కలిపారు.

పాత సైనిక కమిటీ అధ్యక్షుడైన జనరల్ డాంగ్‌వాన్ మిన్‌సు, రక్షణమంత్రి థాన్‌వాన్ థాన్‌సు, ఆంతరంగిక మంత్రి లాన్ దపదిన్‌లను, ప్రధానమంత్రి న్యూగ్యెన్‌ఖాన్ కొత్త తిరుగుబాటు నాయకులు డిటెయిన్ చేశారు.

కొత్త ప్రధానమంత్రిగా ట్రాన్ వాన్ హీ నియమించబడవచ్చునని తెలుస్తూంది. ట్రాన్ వాన్ హీ లోగడ కేంద్ర విదేశాంశాఖ రాష్ట్ర గవర్నరుగా ఉన్నారు, ఇతడుకూడా అమెరికా దాలా అదుపులోనివారని తెలుస్తూంది.

సైగాన్ నగరంలో నేడు గాలిగుమ్మటం దగాలు, బాంబులు, ఇతర పాయుధ శకలాలు ఎక్కువగా కనబడినాయి. కాని శాంతిభద్రతలకు పెద్దగా అంతరాయం ఏమీకల్గలేదు. పోరులో అత్యధికులు నిత్య కృత్యాలు చేసుకుంటూనే ఉన్నారు. కాని ఏమి జరుగుతుందో నన్న ఉత్కంఠ మాత్రం వెలిబుచ్చుతూ వచ్చారు.

నగర వీధులలో తిరుగుబాటుని ఇక్కడ ఉన్న అమెరికా సాయుధ సైనికులకు ఆ మెరికా అధికారులు ఆదేశించారు.

సైనిక

కొత్త అవసరాలకు చేనేత వస్త్రాలు
శ్రీ రఘురామయ్య ప్రసంగం

విజయవాడ, జనవరి 29

రక్షణశాఖ అవసరాలకు పనికివచ్చే ప్రత్యేక రకం కొత్త వస్త్రాలను చేనేత పరిశ్రమ ఉత్పత్తి చేయలేకపోతే, ఆ వస్త్రాలను రక్షణ శాఖ కొనుగోలుచేసే అవకాశం చాలా స్వల్పమైనా ఉంటుందని కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య వేడుకున్నారు.

ఆంధ్ర జిల్లా సహకార సొసైటీ యిచ్చిన మెమోరాండానికి ఆయన సమాధానం చెబుతూ పై విధంగా అన్నారు.

రక్షణశాఖ అవసరాలకు పనికివచ్చే కొన్ని వస్త్రాలను తమవద్ద తీసుకోమని సొసైటీ తన మెమోరాండంలో కోరింది.

రక్షణశాఖ హాస్పిటల్ అవసరాలకు పనికి వచ్చే కొన్ని వస్త్రాలను కొనుగోలు చేయడానికి అభిప్రాయం చేనేత బోర్డు ద్వారా ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. (పి.పి.)

తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చే మైనారిటీలకు తగు వసతులు

కల్పించబడగలవని కలకత్తా పత్రికా గోష్ఠిలో మంత్రి శ్రీ నందా ప్రకటన

కలకత్తా, జనవరి 21

భారతదేశానికి తూర్పు పాకిస్తాన్‌నుండి రాదలచిన మైనారిటీ మతాలవారికి పైగ్రేషన్ సర్టిఫికెట్లను యిచ్చే విషయమై ఉదారంగా వ్యవహరించవలసిందని దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడక్కడ ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్‌లోని మైనారిటీ మతాలకు చెందిన వారు అక్కడే పుడతారనేది భారతదేశం ఉద్దేశ్యం. అయినప్పటికీ వారక్కడ దుర్భర పరిస్థితుల్లో వున్నందున యింక అక్కడ వారుండటం అనావశ్యమని తోచినప్పుడు దయాదాక్షిణ్యాల దృష్ట్యా పైగ్రేషన్ సర్టిఫికెట్లు యిచ్చే విషయమై సడలింపనలను సడలించవలసిందని శ్రీ నందా చెప్పారు.

తన సహోదరులతో కలసి ఢిల్లీకి వలసవచ్చే సమయంలో శ్రీ నందా రాజస్థానంలో జరిగిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు.

తన దేశంలో వున్న మైనారిటీ మతాల వారికి సంపూర్ణమైన భద్రతను కలిగించడం పాకిస్తాన్ ప్రభుత్వ విద్యుక్త ధర్మమని శ్రీ నందా పునరుద్ఘాటించారు. దాడులుపడిన వారికి తగు పునరావాసం కల్పించడం వారి రక్షణ మన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం న్యాయ విరుద్ధమైన పైభరిని అవలంబించినప్పటికీ, కనీసం అక్కడి మైనారిటీ మతాలవారిలో విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకైనప్పటికీ అక్కడి పరిస్థితులను దక్కించుకోవడానికి పాకిస్తాన్ ప్రభుత్వం తీవ్రంగా యత్నించవలసిన అవసరం వున్నదని శ్రీ నందా అన్నారు.

పాకిస్తాన్‌లో ఏమి జరిగినప్పటికీ భారతదేశంలో శాంతికి ఎలాంటి విఘాతాన్ని కలుగనీయబోమని శ్రీ నందా మైనారిటీ మతాలవారికి హామీ నిచ్చారు.

ఆయన మరింకా ఇలాఅన్నారు:

భవిష్యత్తులో మనం జాగ్రత్తగా వుండాలి. మానవులతో మనం వ్యవహరించుచున్నాం. ఇంతకుముందు జరిగే సంఘటనలను రెచ్చిపోవడం కిద్దు. పాకిస్తాన్‌లో మైనారిటీ మతాలవారిని దండించేసే కార్యక్రమం కొనసాగవచ్చు. లేదా మరిం ప్రారంభం కావచ్చు. అలాంటివి జరగకనే నాకు ఆశావహంవుంది. కాని పాకిస్తాన్‌లో ఏమి జరిగినప్పటికీ, అక్కడ కల్లోలం జరుగుతున్నట్లు ఎలాంటి సూచన మనకు అందినా మనం యిక్కడ వెంటనే మన బలాన్ని సమీకరించుకొని, ఇక్కడ ఎలాంటి అల్లర్లు జరగకుండా తగుజాగ్రత్తలను తీసుకోవాలి. మనదేశంయొక్క విశాలమైన ప్రయోజనాల దృష్ట్యా ఇక్కడ శాంతికి భంగం కలుగకుండా చూసుకోవలసిన అవసరం వుంది."

భారతదేశంలో మతకల్లోలాలను ఏవిధంగా వెంటనే నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నామో అదేవిధంగా అక్కడ పాకిస్తాన్ వ్యవహరించగలదనే ఆశాభావాన్ని శ్రీ నందా వెల్లడించారు. కలకత్తాలోని అల్లర్లను వెంటనే అదుపులోకి తీసుకొనిరావడంవలన దాని ప్రభావం పాకిస్తాన్‌పైకూడా పడిందన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లోని అనేకమంది బెంగాలీ ముస్లిమ్‌లు మత సామరస్యంకోసం చేసిన కృషిని శ్రీ నందా మెచ్చుకొన్నారు. అనేకమంది హిందువుల ప్రాణాలను కాపాడేందుకు బెంగాలీ ముస్లిమ్‌లు తమ ప్రాణాలను కూడా తెగించి ముందుకు వచ్చారు. ఈ రకమైన పరస్పర సహృద్భావం పెంపొందగలదని శ్రీ నందా ఆశాభావం వెలిబుచ్చారు.

తూర్పు పాకిస్తాన్‌లో కొన్నివార్తా పత్రికలు చేసిన కృషిని కూడా ఆయన మెచ్చుకొని ఈ రకమైన వాస్తవికత, నిజమైన దేశభక్తి పెంపొందగలదనే ఆశాభావాన్ని శ్రీ నందా వెలిబుచ్చారు.

ఇటీవల అల్లర్లలో తూర్పు పాకిస్తాన్‌లో ఎంతమంది చనిపోయారనే ప్రశ్నకు శ్రీ నందా జవాబిస్తూ "మనజాతీయ ప్రయోజనాల దృష్ట్యా దానిని గురించి నోరెత్తరాదు. అత్యవసర పరిస్థితుల్లో ఏమిచేయాలనేదేమనం సాధారణంగా ఆలోచించవలసి వుంటుందని" అన్నారు.

పాకిస్తాన్‌కుచెందిన 'ఈసమస్యను జరాసక్తి తీసుకొని పెళ్ళడం మంచిదే. మనం దాచుకోవలసిన విషయాలు లేమీ లేవు పై పెచ్చు మనం చెప్పవలసిన విషయాలు చాలా వున్నాయి. కాశ్మీరులో ఏ నాడూ మత కల్లోలాలు లేకపోయినప్పటికీ కాశ్మీరు పరిస్థితిని తన స్వార్థం కోసం పాకిస్తాన్ వినియోగించ దలచుకొంది అని శ్రీ నందా వివరించారు.

కలకత్తా నగరంలోనూ, పశ్చిమ బెంగాల్ కొన్ని ప్రాంతాల్లోనూ అల్లర్లను అణచివేయడంలోను, శాంతి నెలకొల్పడంలోనూ పోలీసులు చేసిన కృషిని శ్రీ నందా కొనియాడారు. మిలిటరీకూడా తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించిన దన్నారు.

పోలీసులూ, ఆఫీసర్లు తమకు ఎలానహాయపడ్డారో కలకత్తాలోని కొంతమంది ముస్లిమ్‌లు తనకు స్వయంగా చెప్పారనికూడా ఆయన అన్నారు. కొంతమంది మత ప్రేరేపితులతో కొట్టుకొనిపోకపోవడం అత్యంత శుభసూచకమని ఆయనన్నారు.

మరొక ముఖ్యవిషయాన్నికూడా శ్రీ నందా పత్రికాగోష్ఠిలో పేర్కొన్నారు. అదేమంటే, బెంగాల్‌లో వివామసుల నాయకులంతా వారికి ఎలాంటి విశేషాలున్నప్పటికీ మైనారిటీ మతాలవారికి రక్షణ యిచ్చే విషయంలో మాత్రం గట్టిగా నిలబడ్డారని ప్రశంసించారు. ఇక్కడ మైనారిటీలకు కాపాడే విషయంలో వారు ఎంతోశ్రద్ధను కీర్తి ప్రదర్శించారని, ఇది చాలా హర్షించదగిన విషయమని ఆయన వివరించారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ పాకిస్తాన్‌లోని మైనారిటీలంతా పాకిస్తాన్ పౌరులనీ, వారిని కాపాడేబాధ్యత పాకిస్తాన్ ప్రభుత్వానిదేనని శ్రీ నందా స్పష్టంచేశారు.

పత్రికాగోష్ఠి పూర్తి అయిన వెంటనే శ్రీ నందా తన సహోదరుడైన శ్రీ టి. టి. కృష్ణమాచారితోనూ, హుమాయున్ కబీర్, శ్రీ యమ్. సి. అన్నాలతో కలసి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

త్రిపుర ప్రాంతంలో నిర్వాసితుల సమస్య
కేంద్రమంత్రుల సమాలోచనలు

కలకత్తా, జనవరి 30

పశ్చిమబెంగాల్ తూర్పుపాకిస్తాన్ కల్లోలాలు బలితంగా ఉత్పన్నమైన స్థితిగతులనుపరిశీలించేందుకు యిక్కడికి వచ్చిన ముగ్గురుకేంద్ర మంత్రులు నిన్న త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ బరీంద్రలాల్‌సింగ్‌తో సంభాషణలు జరిపారు.

12 లక్షల జనాభా కలిగిన త్రిపురాప్రాంతం చిన్న ప్రాంతంలో అదనంగా వచ్చి చేరే నిర్వాసితులకు పునరావాసం కల్పించడం సాధ్యం కాదని శ్రీ సింగ్ కేంద్రమంత్రులకు తెలిపి నట్లేతెలుపారు.

ఇంతకు ముందే త్రిపుర ప్రాంతంలోనికి వచ్చిన నిర్వాసితుల కోసం కొన్ని పరిశ్రమలను నిర్మించేటందుకు తోడ్పడ తలపెట్టినదిగా కూడా ఆయన కేంద్రాన్ని అభ్యర్థించినట్లు తెలియవచ్చింది.

ఈ విషయంలో సవివరంగా మాట్లాడుకునే టందుకు, శ్రీ సింగ్‌ను ఢిల్లీ రావలసిందిగా కేంద్ర అర్థిక మంత్రి శ్రీ అహ్వానించారు.

కేంద్రమంత్రులు నిన్న వాయువులు శ్రీ మతి మైత్రి గూడా సంభాషించారు. రాష్ట్రప్రభుత్వ మంత్రివారితోనూ కలిసి శాంతిసమస్యలు తీర్చాలు చేయాలనీ, అవన్నీ ముఖ్యమంత్రి పర్యవేక్షణ క్రింద పనిచేయాలనీ ఆమె సూచించారు.

అస్సాం రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. నహోమ్ జాదవ్‌పూర్ విశ్వ విద్యాలయ రెక్టార్ అల్పసంఖ్యాకవర్గాల ప్రతినిధులుగూడా కొందరు నిన్న కేంద్రమంత్రులతో సంభాషించారు.

ఆంధ్ర గవర్నరు శ్రీ వరాహ జనవరి 30 న రేడీన తిరుపతి వెడతారు. ఫిబ్రవరి 3 న రేడీన హైద్రాబాద్ తిరిగివస్తారు.

టక్కాలి అప్పులు

భారతదేశం అంతటా

కూపర్ సివిఆర్-5 డీసెల్ ఇంజన్



కొనుటకు ఇప్పుడు లభించుచున్నవి

మీ సమీప వ్యాపారిని కలుసుకోండి

WALCHAND COOPER GROUP

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్

పాత్రుకవర్ 1.735 రూపాయి

CE 3556

అతర్జిజ్ శేఖర్: మెస్సర్సు హింద్ 'ఆటో ఇంజనీరింగ్ కంపెనీ శాస్త్రిపతోడ్, పోస్టుబాక్స్ నెం. 84, సికింద్రాబాద్.



సంపాదకవర్గం: కొట్రగుళ్ల కాశీగోపాలరావు (అధ్యక్షులు) పేటబాబు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య, పిళ్లాంత్ర పట్టాభిరామశాస్త్రి తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్, కొట్రగుళ్ల రాజగోపాలరావు స్వతంత్ర అచ్చు ప్రెంటర్స్ విజయవాడ.